



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 284 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | బుధవారం 2 జూలై 2025 | పేజీలు : 12 | వెల : 2/-




### ఏపీ రాజధాని ల్యాండ్ పూలింగ్ స్కీం

# విధి విధానాలు జారీ

**ల్యాండ్ పూలింగ్ పథకం–2025 విధి విధానాలు జారీ చేసిన కూటమి ప్రభుత్వం**

**భూములు ఇచ్చే రైతులకు వర్తింపజేసే ప్రయోజనాలను పేర్కొన్న ప్రభుత్వం**

**జీవో జారీ చేసిన పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి**

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ల్యాండ్ పూలింగ్ పథకం–2025 విధి విధానాలను చంద్రబాబునాయుడు ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మేరకు పూర్తి వివరాలతో కూడిన సమగ్ర నోటిఫికేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు వర్తించే ప్రయోజనాలను ఆ నోటిఫికేషన్‌లో పేర్కొంది. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేశ్ కుమార్ ఈ నోటిఫికేషన్ జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం కోసం ప్రభుత్వం రైతుల నుండి వేలాది ఎకరాల భూమిని సేకరించిన విషయం తెలిసిందే.

## 'సూపర్‌సిక్స్' అమలుకు

# కట్టుబడి ఉన్నాం

**గ్రామాలు కళకళలాడేందుకు పింఛన్లే ప్రధాన కారణం.. గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పింఛన్లు సరిగా ఇవ్వలేదు**

**తాము పేదలను ఆదుకునేందుకు 'పేదల సేవలో' కార్యక్రమం చేపట్టాం..**

**పింఛన్ల కోసమే నెలకు రూ.2,750 కోట్లు ఖర్చు చేస్తున్నాం**

**'పోలవరం' పూర్తిచేసే బాధ్యతను దేవుడు మళ్లీ నాకే ఇచ్చాడు**




**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

ప్రతినెలా ఒకటో తేదీన గ్రామాలు కళకళలాడేందుకు పింఛన్లే ప్రధాన కారణమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా మలకపల్లిలో సీఎం పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన ప్రజావేదికలో ఆయన మాట్లాడారు. సూపర్‌సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామన్నారు. ఈ సందర్భంగా వేదికపై సీఎం డప్పు కొట్టారు. గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పింఛన్లు సరిగా ఇవ్వలేదని చంద్రబాబు అన్నారు. తాము పేదలను ఆదుకునేందుకు 'పేదల సేవలో' కార్యక్రమం చేపట్టామని తెలిపారు. పింఛన్ల కోసమే నెలకు రూ.2,750 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. పేదలను చులకనగా చూడొద్దని ఆదేశాలిచ్చానన్నారు. పింఛన్ తీసుకోనివారికి తర్వాతి నెలలో అందజేస్తున్నామని తెలిపారు. 'పోలవరం' పూర్తిచేసే బాధ్యతను దేవుడు మళ్లీ నాకే ఇచ్చాడు - మిగతా2లో



## నేషనల్ స్పోర్ట్స్ పాలసీకి గ్రీన్‌సిగ్నల్

- కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు..
- దేశంలోని క్రీడా రంగాన్ని బలోపేతం చేయడంపై దృష్టి
- ఉపాధి లింక్డ్ ప్రోత్సాహక పథకానికి కేబినెట్ ఆమోదం

## రాజకీయంగా ఎన్ని ఇబ్బందులొచ్చినా

# రాజీ పడలేదు



**సోషల్ మీడియాను విస్తృతంగా ఉపయోగించాలని**

**వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి**

**పజా వ్యతిరేక ప్రభుత్వాన్ని నిలదీయడంలో యువతది కీలక పాత్ర**

**పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలి**

**లీడర్లుగా ఎదిగేందుకు ఇప్పుడు గొప్ప అవకాశం**

**పార్టీ ప్రారంభించిన కొత్తలో అందరూ కొత్తవాళ్లే.**

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండడం అనేది రాజకీయాల్లో ఎంతో ముఖ్యమని, అందుకు సోషల్ మీడియాను విస్తృతంగా ఉపయోగించాలని యువ విభాగాన్ని ఉద్దేశించి వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన యువ విభాగ సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. "యూత్ వింగ్ అనేది పార్టీలో క్రియాశీలకమైంది. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని నిలదీయడంలో యువతది కీలక పాత్ర. పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలి. లీడర్లుగా ఎదిగేందుకు ఇప్పుడు గొప్ప అవకాశం. పార్టీ ప్రారంభించిన కొత్తలో అందరూ కొత్తవాళ్లే. పార్టీ పెట్టిన కొత్తలో నేను, మా అమ్మ మాత్రమే ఉన్నాం. నామీద వ్యక్తిగతంగా అభిమానం ఉన్నవాళ్లు నాతో వచ్చారు. నా ప్రస్థానం అక్కడ నుంచి మొదలయ్యింది.. .. ఉప ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక మెజార్టీ నాకు వచ్చింది. పార్లమెంటులో ప్రతి సభ్యుడూ మనవైపు చూసే పరిస్థితి. దాన్ని జీర్ణించుకోలేక మనమీద పగబట్టారు. 18 మంది ఎమ్మెల్యేలు పార్టీలోకి వస్తే.. - మిగతా2లో



### వల్లభనేని వంశీకి

# బెయిల్ మంజూరు

- ఇప్పటివరకూ వంశీపై నమోదైన అన్ని కేసుల్లోనూ బెయిల్ మంజూరైనట్లయ్యింది.
- వల్లభనేని వంశీ జిల్లా జైలు నుంచి విడుదల అయ్యే అవకాశం
- ఈ క్రమంలోనే వంద రోజులకు పైగా వల్లభనేని వంశీ విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీ ఉన్నారు




## ఇకపై అన్నిసేవలు ఒకేచోట..!

- భారతీయ రైల్వే సూపర్ యాప్ 'రైల్ వన్' వచ్చేసింది..!
- భారతీయ రైల్వే వివిధ అన్ని సేవలను ఒకే చోట ఏకీకృతం చేస్తుంది

### భారీగా జీతాలు పెంచిన

# ఏపీ ప్రభుత్వం

- ఉత్తర్వులు జారీ
- గిరిజన గురుకులాల్లో ఔట్‌సోర్సింగ్ బోధనా సిబ్బంది వేతనాలు పెంచిన ప్రభుత్వం
- 1659 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది వేతనాలు పెంచుతూ ఆదేశాలు
- రూ.18000 నుంచి రూ.24,150కి పెంపు




**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్**

రాష్ట్రంలో గిరిజన సంక్షేమ గురుకులాల్లో పనిచేసే అవుట్ సోర్సింగ్ బోధనా సిబ్బందిపై రాష్ట్ర ప్రభుత్వం వరాలు ప్రకటించింది. వారి ఆర్థిక కష్టాలు తీర్చేందుకు వేతనాలు గణనీయంగా పెంచుతూ ప్రభుత్వం ఆదేశాలు - మిగతా3లో



## ప్రభుత్వంలో నాయకత్వ మార్పు ఉండదు

- ఊహాగానాలకు తెరదించిన కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే
- ప్రస్తుతం తమ దృష్టంతా స్థానిక సంస్థల ఎన్నికలు, 2028లో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికలపై ఉంది
- తాను నాయకత్వ మార్పును కోరుకోవడం లేదు
- ముఖ్యమంత్రి పదవి కోసం తనకు ఏ ఎమ్మెల్యే మద్దతు అవసరం లేదు



## తమిళనాడులో భారీ పేలుడు..

- 8 మంది మృతి
- 15 మందికి తీవ్ర గాయాలు
- పేలుడు ధాటికి సత్తూరులోని బాణసంచా యూనిట్‌పై దట్టమైన పొగ

### ఆగస్టు 15 నుంచి మహిళలకు

# ఉచిత బస్సు ప్రారంభిస్తున్నాం

**విశాఖపట్నం**



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే ఇచ్చిన హామీలను అమలు చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం సంతబోమ్మాళి మండల ఉమిలాడ పంచాయితీ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఉదయాన్నే మంత్రి పాల్గొని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. తొలుత పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో 2023 నుంచి వితంతు పింఛన్లు నిలిపి వేశారని ఆరోపించారు. దీనికి 'స్పౌజ్ కేటగిరీ'గా నామకరణం చేశామని వచ్చే నెల నుంచి వితంతు పింఛన్లు అందజేస్తామని వెల్లడించారు. చదువుకునే ప్రతి విద్యార్థికి 'తల్లికి వందనం' పథకం కింద పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం అమలు చేసి తల్లుల ఖాతాల్లో నగదు వేయడం - మిగతా2లో

# 'సూపర్‌సిక్స్' అమలుకు కట్టుబడి ఉన్నాం

-మొదటిపేజీ తరువాయి

"రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చాం. విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తామని చెప్పాం. వైకాపా హయాంలో జరిగిన విధ్వంసం నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. గతంలో వ్యవస్థలన్నీ పడకేశాయి. ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది. వైకాపా హయాంలో పోలవరం ప్రాజెక్టును భ్రష్టు పట్టించారు. డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయే పరిస్థితి వచ్చింది. పోలవరాన్ని పూర్తిచేసే బాధ్యతను దేవుడు మళ్లీ నాకే ఇచ్చాడు. ఇప్పటికే 85 శాతం పనులు పూర్తయ్యాయి. 2027 నాటికి పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం. గోదావరి పుష్కరాలను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహిస్తాం. రాష్ట్రంలోని పర్యటక ప్రాంతాలను ప్రపంచస్థాయిలో తీర్చిదిద్దుతాం. అభివృద్ధి చేస్తాం.. సంపద సృష్టిస్తాం. పెరిగిన ఆదాయాన్ని పేదలకు పంచుతాం. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే దిశగా వెళ్తున్నాం. సూపర్‌సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నాం. తల్లికి వందనం కింద రూ.10వేల కోట్లు జమ చేశాం. ఆగస్టు 15 నుంచి ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. విశాఖలో నిర్వహించిన యోగాంధ్రతో 2 గిన్నిస్ రికార్డులు, 21 వరల్డ్ బుక్ రికార్డులు నెలకొల్పాం.

### గంజాయి, డ్రగ్స్ విక్రయిస్తే తాట తీస్తా

పోలవరానికి కేంద్రం 12,500 కోట్లు కేటాయించింది. రైల్వేజోన్ మంజూరు చేసింది. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ.11,400 కోట్లు ఇచ్చి ఆదుకున్నారు. ఏడాదిలో రాష్ట్రానికి రూ.9.5లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇప్పటికే రూ.5లక్షల కోట్ల పనులు ప్రారంభమయ్యాయి. యువతకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం. మెగా డీఎస్సీ కింద 16,500 మందికి ఉద్యోగాలు వస్తాయి. డీఎస్సీకి అనేక అడ్డంకులు సృష్టించారు. నిరుద్యోగ భృతికి త్వరలోనే శ్రీకారం చుడతాం. నిరుద్యోగ యువతకు కుటుంబపెద్దగా అండగా ఉంటా. 2029 నాటికి పేదరికం లేని సమాజాన్ని చూడటమే లక్ష్యం. ప్రతి కుటుంబానికి సంక్షేమంతో పాటు సంపాదనకు మార్గం చూపుతాం. పీ-4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఇప్పటికే లక్ష కుటుంబాలను దత్తత తీసుకున్నారు. రాష్ట్రానికి




రూ.10లక్షల కోట్ల అప్పులు ఉన్నాయి. అప్పులు తీర్చాలి.. వడ్డీ కట్టాలి.. సంపద సృష్టించాలి. గంజాయి, డ్రగ్స్ తీసుకునేవారు.. విక్రయించేవారిని ఉపేక్షించేది లేదు. అలాంటి వారి తాట తీస్తా. ఆడపిల్లపై చేయి వేస్తే ఈ భూమిమీద అదే చివరి రోజు. పోలీసులు సీసీ కెమెరాలు, టెక్నాలజీ సాయంతో తప్పు చేసేవాళ్లను పట్టుకోవాలి. రౌడీయిజాన్ని సహించను. తెలంగాణలో ఆదాయం ఉన్నా.. ఏపీలో ఇచ్చే పింఛనుతో పోటీలో దరిదాపుల్లో కూడా లేదు. నూటికి 13 శాతం మందికి పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే" అని చంద్రబాబు అన్నారు.

# ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రారంభిస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

జరిగిందని అన్నారు. 'తల్లికి వందనం' పథకం కింద రాష్ట్రంలో 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకం కింద, తల్లుల ఖాతాల్లో రూ. 8745 కోట్లు ప్రభుత్వం జమ చేయడం జరిగిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన నాయకత్వం వలన 10 లక్షల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని కొనియాడారు. సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని అని అన్నారు. మరో ముఖ్య మైన హామీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అగస్టు 15 నుంచి అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వానికి రూ. 2,400 కోట్లు ఆర్థిక భారమైనా కూడా ఉచిత బస్సు పథకం అమలు చేసి మహిళలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని అన్నారు.

### గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది

వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని తీవ్ర స్థాయిలో మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. ఆంధ్రప్రదేశ చరిత్రలో ఎన్నడు లేనివిధంగా రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశారని, అదేవిధంగా చేసిన పనులకు రూ. 1, 35 లక్షల రూపాయిలు పాత బకాయిలు ఉన్నాయని అన్నారు. పాదయాత్ర పేరుతో ప్రజలను మోసం చేశారని, అమ్మ ఒడి పథకం అని చేప్పి ఎంత మంది ఉంటే అంత మందికి నగదును ఇస్తామని చెప్పి ఒక్కరకి మాత్రమే నగదును ఇచ్చి మోసం చేసారని మండిపడ్డారు. గత ఐదేళ్లలో




మత్స్యకారుల అభ్యున్నతిని విస్మరించారని, వారికి పరికరాలు ఇవ్వలేదని, చేపల వేట నిషేధం సమయంలో భృతి కింద రూ.10 వేలు తప్పా మరేమి ఫలితాలను ఇవ్వలేదని ఆరోపించారు. పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డికి రాష్ట్రంలో గంజాయి బ్యాచ్‌ల వద్దకు పరామర్శలకు వెళ్లడం, బెట్టింగ్ బ్యాచ్ వ్యక్తుల విగ్రహాలను ఆవిష్కరించడం తప్పా ఇంకేం పని లేదన్నారు. వైసీపీ నేతలు తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వలన రాష్ట్రాన్ని అస్తవ్యస్థం చేశారని అన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టేందుకు ఒక్క పరిశ్రమ కూడా రాలేదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఉన్న భూతాన్ని వెయ్యి అడుగుల లోతు గొయ్యి తవ్వి అందులో కప్పి బయటకు రాకుండా చేస్తామని తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా రహదారుల అభివృద్ధిని విస్మరించారని, గ్రామాల్లో ఒక్క సీసీ రహదారి కూడా శంకుస్థాపన చేపట్టలేదని, నేడు సిగ్గు లేకుండా కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి గురించి అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. పరామర్శల పేరుతో నాటకాలు ఆడుతున్నారని, సొంత కార్యకర్తను కారు కిందపడి చనిపోతే పరామర్శ చేయకుండా గంజాయి బ్యాచ్ వద్దకు, అవినీతి చేసి జైళ్ళకు వెళ్లిన పలువురుని పరామర్శించడం రాజకీయ నాయకుడు లక్షణమా అని ప్రశ్నించారు.

### అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి మండలం ఉమిలాడ గ్రామం పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి అచ్చెన్నాయుడు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. ఉమిలాడ పంచాయతీ పరిధిలో రూ.1.62 లక్షలతో రహదారిని ప్రారంభించారు. అదేవిధంగా అంతర్గత సీసీ రహదారులు రూ. 56 లక్షల అంచనా వ్యయంతో శంకుస్థాపన చేశారు. రూ.18, లక్షలతో సీసీ రహదారి ప్రారంభోత్సవం , రూ, 14 లక్షలతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, ఆర్డీవో కృష్ణ మూర్తి, పీఎసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్ , తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వివాదంలో రాయుడు మిలటరీ హోటల్

**విశాఖపట్టణం :** విశాఖపట్నం హైవే రోడ్డుపై ఓ మిలిటరీ హోటల్ తిరుమల శ్రీవారి ఆలయ గర్భగుడి నమూనాతో నిర్మించబడి ఉండటమే కాకుండా, జయ ? విజయలు, బంగారు వాకిలి, రాములవారి మెడ, కులశేఖర పడి లాంటి కీలక ప్రాంతాల నమూనాలతో సెట్ వేయడంపై కొందరు భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హోటల్ లో నాన్ వెజ్ వంటలు వడ్డించడంతో శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రతిష్ఠను కించపరచినట్లు భక్తులు మండిపడుతూ సోషల్ మీడియాలో కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. తిరుమల గర్భాలయ నమూనా.. అది కూడా హోటల్ రూపంలో? తిరుమల శ్రీవారి గర్భాలయం అంటే ప్రతి హిందువు గుండె లోతుల్లో భక్తితో నిలిచే పవిత్ర స్థలం. అలాంటి ఆలయ నమూనాను ఉపయోగించి ఓ హోటల్ నిర్మించడం, అందులో మాంసాహార వంటకాలను వడ్డించడం నిజంగా శ్రద్ధా సంపన్న భక్తుల మనసును కలచివేస్తోందన్నది అసలు ఆరోపణ. ఇది సాధారణ వ్యాపార చర్యగా కాకుండా, భక్తుల మత భావనలపై అవమానకరంగా ఉందంటూ భక్తులు మండిపడుతున్నారు. రాయుడు మిలిటరీ హోటల్ విశాఖపట్నం హైవే పక్కనే ఉన్న ఈ హోటల్ పేరు రాయుడు మిలిటరీ హోటల్. హోటల్ నిర్మాణం మొత్తం తిరుమల ఆలయ నిర్మాణ శైలిలోనే తీర్చిదిద్దబడినట్లు వైరల్ అవుతోంది. హోటల్ గేటు వద్ద జయ, విజయల విగ్రహాలు, ఆలయ సుదర్శన చక్రం గుర్తులు, స్వామివారి మెడలో కనిపించే అలంకరణలు కూడా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. తీర్థక్షేత్ర గౌరవాన్ని వ్యాపారానికి వాడకూడదన్నది పలువురి భక్తుల వాదన. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం కేవలం ఆలయం ఒక్కటే కాదని, అది కోట్లాది హిందువుల ఆధ్యాత్మిక కేంద్రం.



అలాంటి గర్భాలయ నమూనాను ఓ మాంసాహార హోటల్ కు ఉపయోగించడమేంటని ప్రశ్నిస్తున్నారూ భక్తులు. ఇది భక్తుల మనోభావాలను గాయపరచడమే కాకుండా, తిరుమల ఆలయం గొప్పతనాన్ని, గౌరవాన్ని తక్కువ చేస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. టీటీడీకి ఫిర్యాదు చేసిన కిరణ్ రాయల్ ఈ హోటల్ వ్యవహారాన్ని గుర్తించిన తిరుపతికి చెందిన కిరణ్ రాయల్ అనే భక్తుడు తక్షణమే టీటీడీ ఈఓ, చైర్మన్ లకు ఫిర్యాదు చేశారు. ఫోటోలు, వీడియోలతో సహా పూర్తి సమాచారం అందజేశారు. ఇదే కాకుండా హోటల్ ఎదుట నిరసన చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్టు ప్రకటించారు. తిరుమల గౌరవాన్ని ఈ స్థాయిలో తక్కువ చేస్తూ ఎవరు వ్యాపారం చేసినా సహించేది లేదని స్పష్టంగా హెచ్చరించారు ఇలా శ్రీవారి గర్భాలయ నమూనాలతో నాన్ వెజ్ హోటళ్లు పెరిగిపోతే ఇది భక్తుల మనోభావాలపై ఘాతుకమే అవుతుంది. దీని పట్ల చర్యలు తీసుకోకపోతే, రాయుడు హోటల్ ఎదుట భక్తులంతా పెద్ద సంఖ్యలో ఆందోళన చేయడానికి సిద్ధం అవుతున్నామని కిరణ్ రాయల్ స్పష్టం చేశారు. ఆయన మాటలకు సోషల్ మీడియాలోను భారీ స్పందన లభిస్తోంది. ఇలాంటి వాటిని అరికట్టడానికి టీటీడీ దృష్టి పెట్టాలని కిరణ్ రాయల్ అభిప్రాయపడుతున్నారు. కిరణ్ రాయల్ చేసిన ఫిర్యాదులో మరో కీలక అంశం ఉందని కొందరు భక్తులు వాదిస్తున్నారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు విజిలెన్స్ స్పెషల్ వింగ్ ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తిరుమల ఆలయ నమూనాలు, గుర్తులు ఎవరు దుర్వినియోగం చేస్తున్నారో పర్యవేక్షించే ప్రత్యేక బృందం అవసరం అన్నది ఆయన అభిప్రాయం. మండిపడుతున్న భక్తులు ఈ ఘటనపై సోషల్ మీడియా ద్వారా పెద్ద సంఖ్యలో భక్తులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. శ్రీవారి ప్రతిష్ఠను బిజినెస్‌కు వాడుకోవడం ఎంతవరకు న్యాయం? ఇది కేవలం అలంకరణ కాదు.. మతసంబంధిత గౌరవాన్ని తృణప్రాయంగా తీసుకునే చర్య అంటూ స్పందిస్తున్నారు. కొన్ని సంఘాలు ఇప్పటికే హోటల్ మూసివేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఇలాంటివి ఒకసారి తలెత్తితే భవిష్యత్‌లో మరిన్ని ఉదంతాలు ఎదురయ్యే ప్రమాదం ఉంటుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అందుకే టీటీడీ ఈ విషయంలో తక్షణమే స్పందించి, న్యాయపరంగా, పరిపాలనా పరంగా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందంటున్నారు. తిరుమల గర్భాలయ నమూనా పేరుతో మాంసాహార హోటల్ నడిపిన వ్యవహారం పునరావృతం కాకుండా.. టీటీడీ చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. మొత్తం మీద ఈ విషయంపై టీటీడీ దృష్టి సారించినట్లు సమాచారం. అయితే చివరగా కొసమెరుపు ఏమిటంటే.. భక్తి కొద్ది ఆ నమూనాను తయారు చేసి ఉండవచ్చని, మరికొందరు నెటిజన్స్ హోటల్ యాజమాన్యానికి మద్దతుగా కామెంట్స్ చేయడం విశేషం

## భారీగా జీతాలు పెంచిన ఏపీ ప్రభుత్వం

-మొదటిపేజీ తరువాయి

జారీ చేసింది. 1659 మంది అవుట్ సోర్సింగ్ బోధనా సిబ్బంది వేతనం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. కేటగిరి ఏ, బీ, సీలో ఉన్న అన్ని విద్యాసంస్థల్లోని బోధనా సిబ్బందికి వేతనాలు పెంచుతూ ఆదేశాలు విడుదల చేసింది. రూ.18000 నుంచి రూ.24,150కి పెంపు: కేటగిరీ ఏలో ఉన్న రెసిడెన్షియల్ స్కూళ్లు, కళాశాలల్లో పనిచేసే జూనియర్ లెక్చరర్లు, పీడీ(సి), లైబ్రేరియన్ల వేతనం రూ.18000 నుంచి రూ.24,150కి పెంచారు. పీజీటీ ల వేతనాన్ని రూ.16,100 నుంచి రూ.24,150కి పెంచారు. టీజీటీ, పీడీ(ఎస్) వేతనాన్ని 14800 రూపాయల నుంచి 19,350 రూపాయలకు పెంచారు. పీఈటీ, ఆర్ట్, క్రాఫ్ట్ మ్యూజిక్ సిబ్బంది వేతనం 10 వేల 900 నుంచి 16 వేల 300 రూపాయలకు పెంచారు. కేటగిరీ బీలోని స్కూల్స్ ఆఫ్ ఎక్సలెన్స్ లేదా కాలేజీ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యాసంస్థల్లో పనిచేసే బోధనా సిబ్బంది వేతనాలూ పెరిగాయి. ఈ కేటగిరి విద్యాసంస్థల్లో పని చేసే 40 మంది జూనియర్ లెక్చరర్లు, 18 మంది పీజీటీల వేతనాలను పెంచారు. ఈ కేటగిరి విద్యాసంస్థల్లోని పీజీటీల జీతాన్ని 25 వేల నుంచి నుంచి 31 వేల 250కు పెంచారు. కేటగిరీ సీలోని అరకువాలీ బాలుర స్పోర్ట్స్ స్కూల్?లో పనిచేసే కోచ్ వేతనాన్ని 25 వేల నుంచి 31 వేల 250కు పెంచారు. అసిస్టెంట్ కోచ్ వేతనాన్ని 22 వేల నుంచి 27వేల 500కు పెంచారు. ఈ మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ గురుకులాల కార్యదర్శికి ప్రభుత్వం ఆదేశించింది. గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం.ఎం. నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 10న రాష్ట్రవ్యాప్తంగా 2వ మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఎయిడెడ్, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలల్లో కార్యక్రమం నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. తగు చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లకు, సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్?కు ఆదేశించింది. ఈ మేరకు పాఠశాల విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ మెమో జారీ చేశారు

## వల్లభనేని వంశీకి బెయిల్ మంజూరు

**విజయవాడ:** ఇళ్ల పట్టాల కేసులో వల్లభనేని వంశీకి బెయిల్ మంజూరైంది. ఈ మేరకు వల్లభనేనికి వంశీకి నూజివీడు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దాంతో ఇప్పటివరకూ వంశీపై నమోదైన అన్ని కేసుల్లోనూ బెయిల్ మంజూరైనట్లయ్యింది. రేపు వల్లభనేని వంశీ జిల్లా జైలు నుంచి విడుదల అయ్యే అవకాశం ఉంది. కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగా వల్లభనేని వంశీపై అనేక కేసులు బనాయించారు. ఈ క్రమంలోనే వంద రోజులకు పైగా వల్లభనేని వంశీ విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీ ఉన్నారు. గత నెలలో రెండు కేసుల్లో వంశీకి బెయిల్ మంజూరు కాగా, తాజాగా ఇళ్ల పట్టాల కేసులో బెయిల్ మంజూరైంది. దాంతో వంశీపై పెట్టిన కేసులన్నింటిల్లోనూ బెయిల్ మంజూరైంది. మొత్తం అన్ని కేసుల్లోనూ వంశీకి బెయిల్ లభించడంతో రేపు(బుధవారం) జిల్లా జైలు నుంచి విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## రాజకీయంగా ఎన్ని ఇబ్బందులొచ్చినా రాజీ పడలేదు

-మొదటిపేజీ తరువాయి

వాళ్లందరిచేతా రాజీనామా చేయించాను. ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించాం. ఆ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం, కాంగ్రెస్ కలిసే పోటీచేశాయి. 2014లో 67 మందితో గెలిచాం. మళ్లీ మన దగ్గర నుంచి 23 మందిని లాక్కున్నారు. .. ఎన్నికష్టాలు వచ్చినా, విలువలు, విశ్వసనీయతకు పెద్దపీట వేశాం. రాజకీయంగా ఇబ్బందులు వచ్చినా రాజీ పడలేదు. ప్రజలకు అందుబాటులో ఉండడం అనేది చాలా ముఖ్యం. ప్రజలకు సమస్య వచ్చినప్పుడు ప్రజలకు తోడుగా నిలబడాలి. మంచి పలకరింపు అన్నది కూడా చాలా ముఖ్యం. ఇవి చేయగలిగితే.. లీడర్‌గా ఎదుగుతారు. యూత్ వింగ్‌లో ఉన్న వారు ప్రభావంతంగా పనిచేయాలి. రాజకీయంగా ఎదగడం మీ చేతుల్లో ఉంది. మిమ్మల్ని రాజకీయంగా పెంచడం నా చేతుల్లో ఉంది. పెరగాలంటే.. మీరు కష్టపడాలి. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయండి. సమర్థత ఉన్నవారిని పార్టీ వ్యవస్థల్లోకి తీసుకురండి. పార్టీని వ్యవస్థీకృతంగా బలోపేతం చేయాలి.

### పార్టీ యువజన విభాగం నేతలతో జగన్ భేటీ

.. మీ పనితీరును మీరు ఎప్పటికప్పుడు మీరే మదింపు చేసుకోండి. జోన్ల వారీగా యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్లను కూడా పెడుతున్నాం. ఎమ్మెల్యేలుగా పోటీచేసిన యువకులు దీనికి ఉంటారు. ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాలోకి రావాలి. వాస్తవాలను చెప్పడానికి ఇది ఒక ఆయుధం. అన్యాయాలను, అక్రమాలను ఈ మాధ్యమం ద్వారా వెలుగులోకి తీసుకురావాలి. ప్రజలందరి దృష్టికి ఈ సమాచారాన్ని చేరవేయాలి. ఎవరికి, ఏ అన్యాయం జరిగినా సమాజం దృష్టికి తీసుకు రావాలి అని వైఎస్ జగన్ సూచించారు. ఈ భేటీలో యూత్ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా, వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి సహా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల అధ్యక్షులు హాజరయ్యారు.

## మెడికల్ సీటు ఇప్పిస్తామని సజ్జల సన్నిహితులు మోసం చేశారు..

-మొదటిపేజీ తరువాయి

కాపాడాలంటూ ఎన్టీఆర్ జిల్లా పుట్రేల గ్రామానికి చెందిన జొన్నాడ సాయిరాం కోరారు. రూ.కోట్ల ఖరీదు చేసే ఇంజక్షన్ చేయించాలని.. ప్రభుత్వం తరపున వైద్యసాయం అందించి తమ చిన్నారిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థనలను పరిశీలించిన లోకేశ్.. ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## బనకచర్లకు బ్రేక్...

**కర్నూలు :** బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి ఏపీ ప్రభుత్వానికి షాక్ తగిలింది. కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ అనుమతి ఇవ్వడానికి నిరాకరించింది. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ తెలిపింది. అలాగే ఏపీ ప్రభుత్వానికి పలు సూచనలు చేసింది. 3000 టీఎంసీల గోదావరి జలాలు ఏటా సముద్రంలో కలుస్తున్నాయని.. ఇందులో 200 టీఎంసీలు ఉపయోగించుకునేందుకు ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కేంద్రం షాకిచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు నిరాకరించింది. పోలవరం - బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ తెలిపింది. బనకచర్ల ప్రాజెక్టుపై పలు అభ్యంతరాలు వచ్చాయన్న కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ.. బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలంటే గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రైబ్యునల్ తీర్పును పరిశీలించాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టుకు కావాల్సిన పర్యావరణ అనుమతుల కోసం సీడబ్ల్యూసీని సంప్రదించాల్సిన అవసరం ఉందని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. 1983లో గోదావరి ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా బనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తున్నారని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ తెలిపింది. బనకచర్ల ప్రాజెక్టు లో నీటి నిల్వపై కేంద్ర ప్రభుత్వంతో అధ్యయనం చేయించడం సహా, ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన అనుమతులు, పర్యావరణంపై ఏ మేరకు ప్రభావం పడుతుందనే దానిపై అంచనా వేసిన తర్వాతే బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వడానికి అవకాశం ఉంటుందని కమిటీ వెల్లడించింది. బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతుల ఇవ్వలేమన్న కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ.. ఏపీ ప్రభుత్వానికి కీలక సూచనలు చేసింది. బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనలపై కేంద్ర జలసంఘం సాయంతో వరద నీటి లభ్యతపై అధ్యయనం చేయాలని సూచించింది. అలాగే గోదావరి వాటర్ డిస్ప్యూట్స్ ట్రైబ్యునల్ అవార్డుకు విరుద్ధంగా ఉన్న అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. అలాగే ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల పంపిణీపై సెంట్రల్ వాటర్ కమిషన్ అనుమతి తీసుకోవాలని తెలిపింది. సముద్రంలో వృథాగా కలిసే గోదావరి వరద జలాలను రాయలసీమకు మళ్లించి.. రాయలసీమను సస్యశ్యామలం చేయాలని ఏపీ ప్రభుత్వం భావించింది. గోదావరి నుంచి 3000 టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తోందని.. ఇందులో 200 టీఎంసీల నీటిని బనకచర్ల ప్రాజెక్టు ద్వారా ఉపయోగించుకుంటే రాయలసీమకు మేలు కలుగుతుందని సీఎం చంద్రబాబు పదే పదే చెప్తున్నారు. సముద్రంలో వృథాగా కలిసే మిగులు జలాలను రెండు రాష్ట్రాలూ ఉపయోగించుకోవాలని చంద్రబాబు సూచిస్తున్నారు. ఈ క్రమంలోనే రూ. 80,000 కోట్లతో బనకచర్ల ప్రాజెక్టు చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు రచించింది. అయితే, తెలంగాణ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

బుధవారం 2 జూలై 2025




www.viswamvoice.com

# ఏడాది తప్పిదాల్ని సవరించుకుంటూ ఇంటింటికీ తెలుగుదేశం

**శంఖవరంలో నా ఆధ్వర్యంలో నెలంతా ఇంటింటికీ ...**

**ప్రత్తిపాడు తెలుగు దేశం సీనియర్ నేత పర్వత సురేష్**



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలోని లోపాలను ఎన్.డి.ఏ. కూటమి ప్రభుత్వం సరిచేస్తూ ఏడాది కాలంగా రాష్ట్రాన్ని పునర్ నిర్మాణం దిశగా నడిపిస్తోంది.... స్వల్పకాలిక అభివృద్ధి లక్ష్యాలతో పాటు వికసిత ఆంధ్రప్రదేశ్ సాధన కోసం స్వర్ణాంధ్ర-2047 విజన్ వంటి దీర్ఘకాలిక ప్రణాళికల్ని రూపొందించి అమలు చేస్తోంది... ఈ ఏడాది విజయాలను ప్రజల్లో ప్రచారం చేసేందుకు ఎన్.డి.ఏ. సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ పేరుతో జూలై 2 నుంచి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది... ఈ మేరకు రాష్ట్ర, నియోజకవర్గాల స్థాయిల్లో సన్నాహక సమీక్షా సమావేశాలను కూడా తెలుగు దేశం పార్టీ నిర్వహించిందని పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల తెలుగుదేశం పార్టీ పూర్వ ప్రచార కార్యదర్శి, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్ పేర్కొన్నారు. శంఖవరంలోని నెల రోజుల ఇంటింటికీ సుపరిపాలన కార్యక్రమానికి నేతృత్వం వహించమని తనని ఎమ్మెల్యే సత్యప్రభ ఆదేశించారని సురేష్ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరంలోని తన స్వగృహంలో మంగళవారం మధ్యాహ్నం పాత్రికేయుల సమావేశాన్ని సురేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ... ఇంటికి కూటమి నేతలు, శ్రేణులు ప్రజలతో మమేకమై తిరుగుతూ ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని నెల రోజుల పాటూ ప్రజలకు వివరిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను చాలా వరకు ఇప్పటికే నెరవేర్చిందని, ఇంకనూ ఏమైనా సమస్యలు, తప్పిదాలు ఉంటే తెలుసుకుని వాటిని సరిచేసేందుకు, ఇంకనూ ప్రజానీకానికి ఏమి చేయాలనే దానిపై ఆలోచన చేసేందుకే కూటమి ప్రభుత్వం ఇంటింటా సుపరిపాలన... తొలి అడుగు కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. ఎన్.డి.ఏ. కూటమి ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లోని తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా, అన్నా క్యాంటీన్ ఇప్పటికే అమలు చేస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం త్వరలోనే అందుతాయని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్యను పారద్రోలేందుకు ఎన్నో మల్టీ మిలియనీయర్ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలను కుదుర్చుకున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రపంచ అగ్రగామి దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన నేత నరేంద్ర మోడి, ఆంధ్రప్రదేశ్ విజనరీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందన్నారు. తన భర్త, దివంగత వరుపుల రాజా మరణం అనంతరం కూడా రాజా రాజకీయ వారసురాలిగా సత్యప్రభను నమ్ముకున్న పార్టీ శ్రేణులను, రాజా అభిమానులు, ప్రజలనూ కాపాడు కునేందుకు తన దుఃఖాన్ని, కుటుంబాన్ని సైతం పక్కకు పెట్టి ఎమ్మెల్యే సత్యప్రభ నియోజకవర్గానికి అండగా నిలిచారని సురేష్ ప్రశంసించారు. ప్రత్తిపాడు నియోజకవర్గ ఏడు దశాబ్దాల రాజకీయ, ప్రజాస్వామ్య ఎన్నికల ఫలితాల చరిత్రను 2024 శాసనసభ ఎన్నికల్లో తిరగరాసి ఆధిక్యం ఓట్లతో విజయకేతనం ఎగుర వేసారన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని రాష్ట్ర మంత్రులు, అధికారులు, ప్రజల సమన్వయంతో అభివృద్ధి చేస్తూ ప్రజల మన్ననలు సత్యప్రభ అందుకుంటూ ఉన్నారు అన్నారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల పాలనలో శంఖవరం మండలంలో కనీసం అభివృద్ధికి నోచుకోకుండా కలగా మిగిలి పోయిన ఎన్నో పనులను సాధించి సత్యప్రభ అభివృద్ధి చేసారని పేర్కొన్నారు. జిల్లాలో ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో అగ్రగామిగా నిలిపే దిశగా ఎమ్మెల్యే సత్యప్రభ కృషి చేస్తున్నారు. 2 తేదీ నుంచి నిర్వహిస్తున్న ఎన్.డి.ఏ. సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో పార్టీ శ్రేణులంతా పాల్గొని విజయవంతం చేయాలని పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల తెలుగు దేశం పార్టీ పూర్వ ప్రచార కార్యదర్శి, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్ పిలుపును ఇచ్చారు.

## పింఛన్లు పంపిణీ చేసిన సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు.....



**కాకినాడసిటీ : విశ్వం వాయిస్ న్యూస్** నిరుపేదల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.స్థానిక 34వ డివిజన్ బ్యాంక్ పేట నందు నిర్వహించిన కార్యక్రమంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు పాల్గొని లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే నిరుపేద కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నేడు పెన్షన్ సొమ్మును పెంచి లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, గదుల సాయిబాబా, డివిజన్ నాయకులు పొంగా సత్య , బచ్చు కృష్ణ, కటౌట్ శ్రీను, నక్క సూరిబాబు, సత్తిబాబు, పొంగ సత్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ పాండురంగ విఠల్ గారి పదవి విరమణ....



**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డా. ఎం.పాండురంగ విఠల్ పదవీ విరమణ కార్యక్రమం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, ఆర్థోపెడిక్స్ విభాగంలో పదవి విరమణ చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డా.విఠల్ వృత్తి నిబద్ధత, సేవా గుణం, రోగులు మరియు విద్యార్థుల పట్ల ఆప్యాయత గురించి వక్తలు మాట్లాడటం జరిగింది.28 సంవత్సరములు గా వైద్య వృత్తిలో డా.విఠల్ సాధించిన విజయాలు గురించి ప్రత్యేకం గా కొనియాడటం జరిగింది. ఈ కార్యక్రమ%శీ% లో రంగరాయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.విష్ణువర్ధన్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి, ఆర్థోపెడిక్స్ ప్రొఫెసర్లు డా.జి.ఎస్.ముఖర్జీ, డా.శివానంద, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ,ఆపరేషన్ థియేటర్ సిబ్బంది, ఇతర విభాగాల వైద్యులు,పి.జి. వైద్యులు, పాల్గొన్నారు. అనంతారం జనరల్ ఆసుపత్రి నుంచి రంగరాయ వైద్య కళాశాల వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.

## ఇలలో వెలసిన "బ్రహ్మలు "ఇప్పటి వైద్యులు....



**కాకినాడ రూరల్:విశ్వం వాయిస్ న్యూస్** మృత్యువుకు దగ్గరలో ఉన్న రోగుల్ని యధాస్థితికి తీసుకువచ్చి సంపూర్ణ ఆరోగ్యవంతుడిని చేసే శక్తి ఒక్క వైద్యులకు మాత్రం ఉందని లయన్స్ ప్రాంతీయ చైర్మన్ దేవత పుత్రరావు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధిని తగ్గించడానికి శక్తివంతమైన మందులు ఎన్ని ఉన్నా సరైన వైద్యుడు లేకపోతే సత్ఫలితాలు లభించవన్నారు. జోన్ చైర్మన్ ఎం ఎస్ ఆర్ వి సత్యనారాయణ మాట్లాడుతూ వైద్యులపై విశ్వాసం, నమ్మకం ఉన్నప్పుడే రోగి త్వరగా కోలుకుంటాడని తెలిపారు. ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ నిస్వార్థ వైద్య ప్రముఖుడు, వైద్య వృత్తికి ఆదర్శంగా నిలిచిన డాక్టర్ బీసీ రాయ్ సేవలకు స్ఫూర్తిగా వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. అనంతరం డాక్టర్ గౌరీ శేఖర్, డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, డాక్టర్ చల్లా భావ తేజ , డాక్టర్ సువర్ణ రాజులను ఘనంగా సత్కరించారు. క్లబ్ అధ్యక్షురాలు శ్రీదేవి రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎం వి ఎస్ ఎల్ ప్రసూన, శ్రీ వాణి, అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, అడబాల సత్యనారాయణ, ఎస్ .శ్రీ నగేష్, చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో పేకాట దందాపై పోలీసుల మెరుపుదాడి %-% ఐదుగురు అరెస్ట్, నగదు స్వాధీనం



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** జిల్లాలో ఎలాంటి జూద క్రీడలు చోటుచేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఐపీఎస్ ఇటీవల అన్ని పోలీసు శాఖ అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా నిరంతర పరిశీలన కొనసాగుతోంది.ఈ నేపథ్యంలో మంగళవారం జగ్గంపేట సీఐ వై.ఆర్.కె శ్రీనివాస్ కు వచ్చిన విశ్వసనీయ సమాచారం ఆధారంగా, జగ్గంపేట ఎస్ఐ రఘునందన్ రావు ఆధ్వర్యంలోని పోలీసు బృందం సోమవారం గ్రామ శివారులోని గుర్రంపాలెం రోడ్డులో, పోలవరం కెనాల్ వద్ద పేకాట ఆడుతున్నవారిపై ఆకస్మిక దాడి నిర్వహించింది.ఈ దాడిలో ఐదుగురు పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసిన పోలీసులు, వారి వద్ద నుండి రూ.10,050 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై సంబంధిత ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరుగుతుంది .ఎవరైనా పేకాటలు గుండాటలు మరియు జూద క్రీడలకు పాల్పడినా అదేవిధంగా అశ్లీల నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేసిన కఠిన చర్యలు తప్పవని జగ్గంపేట సి ఐ వై ఆర్ కె శ్రీనివాస్ హెచ్చరించారు

## మీ ఇండ్లలో ఇలాంటి చెత్త భోజనాన్నే భుజిస్తారా... ?

**పాఠశాలలు, అంగన్వాడి సిబ్బందికి ఫుడ్ కమిషన్ అక్షింతలు**

**శంఖవరం మండలంలో విస్తృత తనిఖీలు**

**అవినీతి సిబ్బందికి షోకాజ్ నోటీసులకు ఆదేశం**



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇలాంటి చెత్త భోజనాన్ని బడి పిల్లలకు ఎట్లా పెడుతున్నారు... అదే మీ ఇండ్లలో మీరయితే ఈ పనికిమాలిన ఆహార పదార్థాలను భుజిస్తారా... ఇదేమిటి ఈ కూరలో తాలింపు వేయలేదేమీటీ... ఓహ్... ఈ వేరుశెనగ చిక్కీ పొట్లాలపై తయారీ, పదార్థాల నిల్వ గడువు తేదీలను ముద్రించి లేదేం... ఈ హాజరు పట్టీ నిర్వహణ సరిగ్గా లేదేం... అరె ఈ గుడ్లు ఏమిటీ ఇలా కుళ్ళి ఉన్నాయి... ఇవా విద్యార్థులు... చిన్న పిల్లలకు పెడుతున్నవీ...!? కింది స్థాయి సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించడం లేదు. లాభం లేదు సిబ్బందిపై అధికారుల పర్యవేక్షణ సరిగా లేదు. విధుల్లో అలక్ష్యం, నిర్లక్ష్యం, అవినీతికి భాద్యులైన సిబ్బంది అందరికీ షోకాజ్ నోటీసులను జారీ చేయండి అంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు జక్కంపూడి కృష్ణ కిరణ్, ఇలక్ష్మీరెడ్డి సంయుక్తంగా అక్షింతలు వేసారు. ప్రభుత్వ సిబ్బందికి బాగా తలంటారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం నెల్లిపూడి, శంఖవరం గ్రామాల్లో కమీషన్ సభ్యులు మంగళవారం విస్తృతంగా పర్యటించి తనిఖీలు చేసారు. తొలుత నెల్లిపూడిలో అంగన్వాడీ కార్యకర్త నరాల భూలక్ష్మి అంగన్వాడి కేంద్రం 2 లో ఆహార పదార్థాలు, వంట సరకులను క్షుణ్ణంగా తనిఖీలు చేసారు. హాజరు పట్టికను, ఇతర దస్త్రాలనూ పరిశీలించారు. అనంతరం శంఖవరం అంబేద్కర్ నగర్ లోని అంగన్వాడీ కార్యకర్త మాసా రాజ్యలక్ష్మి అంగన్వాడీ కేంద్రం 4 లోని ఆహార పదార్థాలను తనిఖీ చేసి, హాజరు పట్టికను, ఇతర దస్త్రాలనూ పరిశీలించారు. పిల్లల వాస్తవ హాజరు, హాజరు పట్టీలో కార్యకర్తలు నమోదు చేసిన హాజరుకు భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. ఎక్కువ మంది పిల్లలు హాజరైనట్టు ఉద్దేశపూర్వకంగా నమోదుచేసినట్టు వెల్లడి ఔతోందని తప్పు పట్టారు. అలాగే ఉండాల్సిన ఉండాల్సిన ఆహార పదార్థాల నిల్వల కంటే తక్కువ ఉండడాన్ని కూడా తప్పు పట్టారు. అంగన్వాడి కేంద్రాలపై సూపర్వైజర్ల పర్యవేక్షణ లోపించినట్లు కనబడుతోందని, వీటిపై నిరంతర పర్యవేక్షణ అవసరమని, సూపర్వైజర్లు బి.వెంకట రజని, వింజమూరి అరుణశ్రీ,, అంగన్వాడీ కార్యకర్తలకు షోకాజ్ నోటీసు ఇవ్వమని శంఖవరం ఐసిడిఎస్ సిడిపిఓ పర్వత వెంకటలక్ష్మిని ఫుడ్ కమీషన్ సభ్యుడు లక్ష్మీరెడ్డి ఆదేశించారు. ఇప్పటికే బదిలీ అయిన అరుణశ్రీకి షోకాజ్ నోటీసులను నోడల్ ఆఫీసర్ జెస్సీ ఫ్లారెన్స్ జారీ చేయాలని ఆదేశించారు. అనంతరం శంఖవరం జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాలలో తనిఖీలు చేసారు. మధ్యాహ్న భోజన పథకంఅన్నాన్ని సన్నీ బియ్యంతో కాకుండా దొడ్డు బియ్యంతో వండినట్టు గుర్తించి అక్షింతలు వేసారు. చెట్నీలో పోపులు, తాలింపు లేకపోవడం, పుల్లగా ఉండడాన్ని, కోడి గుడ్లు నాసిరకంగానూ, చిట్లిపోయి ఉండడాన్ని గుర్తించారు. మధ్యాహ్నం భోజనం తయారీ ఏజెన్సీ నిర్వాహకులు ఎవరని ప్రధానోపాధ్యాయురాలు కామేశ్వరమ్మను ఆరాతీశారు. బెండపూడికి అల్లూరి సీతారామరాజు ట్రస్ట్ నిర్వాహకురాలు అల్లూరి సీతావరలక్ష్మిని బదులిచ్చారు. గుడ్లను పాఠశాల ఆవరణలోనే ఉడికించే ఏర్పాట్లు చేయాలని, సన్నబియ్యాన్నే వండేలా చర్యలు తీసుకోవాలని ఎఎస్ఓ ప్రసన్నలక్ష్మి, పెద్దాపురం డివైఇఓ ప్రభాకర శర్మలను ఆదేశించారు. అనంతరం ఈ సమీపంలోని ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూలు వసతిగృహ వంటగదిని, ఆహార పదార్థాలను తనిఖీ చేసారు. పాల ప్యాకెట్లను గడువు లోపునే వినియోగించాలని, కంది పప్పు, శనగలు, చక్కీలను పరిశీలించారు. చక్కీ ప్యాకెట్లపై ముగింపు తేది లేకపోవడాన్ని గుర్తించి, సంబంధిత సరఫరాదారుకు విషయం తెలిపి, తక్షణమే తయారు తేది, ముగింపు తేది తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ వీర్రాజు, వార్డెన్ లకు సూచించారు. ఇక్కడి మాత్రం సన్నబియ్యం అన్నంతో పాటు కూర నాణ్యతతో ఉండడాన్ని అభినందించారు. ఈ సందర్భంగా కమీషన్ సభ్యులు లక్ష్మీరెడ్డి, కృష్ణ కిరణ్ మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం ఎంతో మంచి లక్ష్యంతో అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం, అంగన్వాడి కేంద్రాల్లో అందించే ఆహార పదార్థాల్లో నాణ్యత, ప్రమాణాలు విధిగా పాటించాలి అన్నారు. ఆయా పాఠశాలల్లో తాము గుర్తించిన లోపాలను సరిదిద్దుకునేలా చర్యల్ని తీసుకోవడమే తమ పర్యటన ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. జిల్లాలో మూడు రోజుల పాటు తమ పర్యటన కొనసాగుతుందని, మలి విడతలో గిరిజన గ్రామాల వసతి గృహాల్లో తనిఖీ చేస్తామన్నారు. ఈ తనిఖీల్లో కాకినాడ డివైఇఓ ఎన్.వెంకటేశ్వరరావు, ఏఎస్టీ భానుప్రియ, శంఖవరం మండలం విద్యా శాఖాధికారి సూరిశెట్టి వెంకటరమణ పాల్గొన్నారు.

## కూనవరం సీ. హెచ్. సీ. లో జాతీయ డాక్టర్స్ డే వేడుకలు - సూపరింటెండెంట్ డాక్టర్ కె మహేష్ బాబు



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కూనవరం మండలం కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు జాతీయ వైద్యుల దినోత్సవం వేడుకలు జరిపారు. కేక్ కట్ చేసి వైద్యాధికారులకు వైద్య సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. పేద ప్రజల ప్రాణాలు కాపాడేందుకు వైద్యులు చేస్తున్న సేవను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో కోతులగుట్ట ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. మహేష్ బాబు, డా. సీ. తేజ, డా. ప్రజ్వల, హెడ్ నర్స్ బి. బొజ్జి, ఫార్మసిస్ట్ తుష్టి జోగారావు, వైద్య సిబ్బంది పలీనా, నగేష్, సాయమ్మ, శ్రీనివాస్ రెడ్డి, తేజ, సతీష్, రమేష్, బాపిరాజు, ప్రసన్న, రామాదేవి, భువనేశ్వరి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రాబోవు గోదావరి- శబరినదుల వరదలకు అన్ని రకాల సహాయం అందుతుంది- చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలో 1జులై 2025 మంగళవారం రోజున మధ్యాహ్నం రెండు గంటలకు ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారి అధ్యక్షతన. స్థానిక టేకులబురులోని భాస్కర ఫంక్షన్ హల్ నందు గోదావరి శబరి నదుల వరదల సమీక్ష సమావేశం నిర్వహించబడినది. సదర సమావేశం నందు స్థానిక సర్పంచులు వారి యొక్క సూచనలను, సలహాలను అలాగే రాజకీయ ప్రముఖుల యొక్క సూచనలను, గ్రామ పెద్దల యొక్క సూచనలను ప్రాజెక్ట్ అధికారి వారు విని వారి యొక్క సూచనలు కనుగుణంగా రాబోవు గోదావరి శబరి వరదల పై తీసుకోవాల్సిన ముందస్తు చర్యలను తీసుకొని రాబోవు గోదావరి శబరి నదుల వరదలను సమర్ధవంతంగా ఎదుర్కొనుట జరుగును అని ఎవరు కూడా అధైర్య పడవద్దు అని, అందరికీ రావాల్సిన నిత్యవసర సరుకులను బఫర్ స్టాకులను ఆయా పంచాయతీలలో ఏర్పాటు చేయుట జరుగునని, పునరవాస కేంద్రముల వద్ద త్రాగునీరు ,ఎలక్ట్రిసిటీ, మరియు మొబైల్ టాయిలెట్లను కూడా ఏర్పాటు చేయడం జరుగును అని, ప్రతి రోడ్డు ముంపునకు గురి అయిన ప్రదేశం నందు కంట్రీ బోర్డులను నియమించుట జరుగును అని, బొదునూరు టు ఏడుగురాళ్ల పల్లి వరకు గల రోడ్డును అత్యవసర సమయంలో ఉపయోగించుట జరుగును కావున దానిపై మరమత్తుల కొరకు ఫారెస్ట్ అధికారుల క్లియరెన్స్ తెప్పించి రవాణాకు అనుగుణంగా చేయుట జరుగునని ఈ సమావేశము నందు తెలిపి ఉన్నారు. సదరు సమావేశమునకు స్థానిక సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, మండల అధికారులు, అన్ని శాఖల సిబ్బంది వారు హాజరై ఉన్నారు.

## బి జె పి వికసిత సంకల్ప సభ



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ గారి 11 సంవత్సరాల కేంద్ర ప్రభుత్వం పాలనపై ది మూడు ఏడు రెండువేల 25 గురువారం అల్లూరి జిల్లా రంపచోడవరం అసెంబ్లీ చింతూరు సబ్ డివిజన్ కూనవరం మండలం భాస్కర టాకీస్ నందు వికసిత సంకల్ప సభ ఏర్పాటు చేయడమైనది ఈ సంకల్ప సభకు రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి మండల స్థాయి గ్రామస్థాయి కార్యకర్తల పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతూ ఈ కార్యక్రమ ముఖ్య అతిథులు రాజ్యసభ సభ్యులు పాక సత్య నారాయణ గారు జిల్లా అధ్యక్షురాలు శాంత కుమారి గారు ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ స్టేట్ బొజ్జి రెడ్డి గారు జిల్లా ఇంచార్జ్ గంగయ్య గారు ట్రైకార్డ్ డైరెక్టర్ కృష్ణారావు గారు జిసిసి స్టేట్ డైరెక్టర్ పి రాజారావు గారు కాఫీ బోర్డ్ డైరెక్టర్ ఉమామహేశ్వరరావు గారు ముఖ్య నాయకులు పాల్గొంటారు అని పత్రికా ముఖంగా చింతూరు మండల అధ్యక్షులు బి.వి.ఎస్ రమణారెడ్డి గారు కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు రామారావు గారు జిల్లా సీనియర్ నాయకులు నామాల శ్రీనివాస్ గారు కిసాన్ మోర్చా జిల్లా నాయకులు నోముల సత్యనారాయణ గారు పత్రికా ముఖంగా తెలియపరచడమైంది

# పదవి విరమణ చేసిన సుబ్బారావుకు ఘన సన్మానం

## జేజేలు పలుకుతూ పూల వర్షం కురిపించిన అంభికపల్లి అగ్రహారం గ్రామ ప్రజలు స్కూల్ పిల్లలు





రామచంద్రపురం మండలం విశ్వం వాయిస్ న్యూస్ :-అంభికపల్లి అగ్రహారం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న ఏడిద రామ సుబ్బారావు పదవీ విరమణ కార్యక్రమం అత్యంత అద్భుతంగా గ్రామ ప్రజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల పలు గ్రామాల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయ, ఉపాధ్యానిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో అయన 8 సంవత్సరాలుగా తమ గ్రామంలో వున్న పాఠశాలలో పనిచేస్తూ గ్రామ ప్రజలు అభినందనలు పొందుతూ స్కూల్ అభివృద్ధిలో కీలక పాత్ర పోసించడంలో సుబ్బారావు రాజి పడని వైనం. అయితే సుబ్బారావు ఉపాధ్యాయ వృత్తి నుండి పదవీ విరమణ అయ్యారని తెలుసుకున్న అంభికపల్లి అగ్రహారం గ్రామస్థులు ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు సుబ్బారావు వచ్చే మార్గంలో సుమారు అయిదు వందల మీటర్లు పొడవున విద్యార్థులు, గ్రామ ప్రజలు పూల వర్షం కురిపించడం జరిగింది. అనంతరం సభాప్రాంగణం లోకి ప్రవేశించడం జరిగింది. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూల మాల అలంకరణ చేసి వందేమాతరం గీతంతో సభ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్ ఈ ఓ 1,ఎమ్ ఈ ఓ 2 ముఖ్య అధితులుగా హాజరైనారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు తల్లితండ్రులు పలువురు మాట్లాడాతూ 8 సంవత్సరాలు క్రితం పాఠశాల ఉపాధ్యాయుడుగా విధి నిర్వహణలో భాగంగా మా గ్రామానికి వచ్చి మాలో ఒకడిగా ఉంటూ మా పిల్లలు చదువులు విషయంలో ఎక్కడా ఆటంకం లేకుండా పనిచేసారని అన్నారు. అలానే పాఠశాలలో పిల్లలు వాడే టాయిలెట్స్ విషయంలో గాని,మధ్యాహ్నం భోజనం సదుపాయంలో ఎక్కడ ఎటువంటి వివాదాలుకు తావు లేకుండా పని చేసారన్నారు. స్కూల్ పిల్లలు రామ సుబ్బారావు మాస్టర్ మీద ప్రేమ తో పూల మాలలుతో అలంకరించి,అనేక బహుమతులు కానుకగా ఇచ్చారు. అలానే మధ్యాహ్నం భోజన వండే సిబ్బంది,స్థానిక అంగన్వాడీ సిబ్బంది మరియు ఏఎన్ఎమ్,ఆశ వర్కర్స్ ఎలక్ట్రికల్ పరికరాలు బహుకరించడం జరిగింది. అలానే గ్రామ పెద్దలు మాట్లాడుతూ మా గ్రామ పాఠశాలలో పనిచేస్తూ మా పిల్లలు ఉన్నత స్థాయిలో వెళ్ళటానికి పునాధులు వేస్తున్న ఏడిద రామ సుబ్బారావుని అభినందిస్తూ అయనకు ఘన సన్మానం చేయాలనీ గ్రామ కమిటీ తీర్మానం చేశామని అన్నారు. అందుకే అయన వద్దు అన్న సరే ఊహకు అందని రితిలో ఈ సభ ఏర్పాటు చేశామన్నారు. ఉపసర్పంచ్ కొప్పుల శివకుమార్ మాట్లాడుతూ రామ సుబ్బారావు మాస్టర్ నిబద్ధతకు నిదర్శనం అని, విద్యార్థుల అభ్యున్నతకి పాటు పడుతూ,పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసి నేడు పదవీ విరమణ చేస్తున్న మాస్టర్ కు ఉపాధ్యాయుడుగా ఘన వీడ్కోలు తెలియ జేశారు. అలానే ఒక గవర్నమెంట్ ఉద్యోగిగా ఈ రేటైర్మెంట్ అనేది చాలా ప్రాముఖ్యతతో కూడుకున్నదని,అందుకే అయన సేవలను గుర్తించి సుబ్బారావు మాస్టర్ కు చిరు సత్కారం చేశామన్నారు. అనంతరం గ్రామ పెద్దలు పెయ్యల భాస్కరరావు మాట్లాడుతూ మా గ్రామంలో కుల,మత బేధాలు వుండవు అని అందరం కలిసే ఉంటూ గ్రామంలో ఏ కార్యక్రమం జరిగినా అందరం ఒకే మాటమీద నిలబడి గ్రామ కట్టుబాట్లును ఎక్కడా దాటకుండా పని చేస్తామని అన్నారు. అలానే చదువులు చెప్పిన మాస్టర్ కు మరో జన్మలో అయినా మా అంభికపల్లి అగ్రహారం గ్రామం గుర్తు ఉండేలా ఉండాలని,అందుకు ఈ ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమానికి వచ్చిన అనేకమందికి మా గ్రామం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. తదుపరి ఎమ్ఈఓ లు ఇద్దరు మాట్లాడుతూ పాఠశాలలో ఏ కార్యక్రమం తలపెట్టినా ముందుగా రామ సుబ్బారావు మాస్టర్ మాత్రమే ముందుగా పూర్తి చేసే వారన్నారు. అయనకు ఉపాధ్యాయ వృత్తి మీద ఎంతో ఎక్కువ మక్కువ అని అందుకే సమయం పాటించడంలో ఆయనకు ఆయనే సాటి అన్నారు. ఇది ఇలా ఉండగా చుట్టుపక్కల గ్రామాల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయ, ఉపాధ్యాయనిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అనేక సందర్భాలులో సుబ్బారావుతో పని చెయ్యడం ఒక గొప్ప అనుభూతిని ఇచ్చింది అన్నారు. అయన ఎక్స్పీరియన్స్ మాకు అనేక సమయాలలో సమయ స్పూర్తిని కల్పించిందన్నారు. ఇంకా మాకు సర్వీస్ ఉంది కాబట్టి రామ సుబ్బారావు మాస్టర్ ని ఆదర్శం గా తీసుకొని ముందుకు వెళ్తాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు,తల్లితండ్రులు, గ్రామం ప్రజలు మరియు చుట్టుపక్కల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయని, ఉపాధ్యాయలు,సుబ్బారావు మాస్టర్ కుటుంబ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండపేట ముస్లిం జెపిసి కన్వీనర్‌గా సయ్యద్ ఇబ్రహీం ఎన్నిక



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...**మండపేట ముస్లిం జె ఏ సి కన్వీనర్ గా సయ్యద్ ఇబ్రాహీం ఎన్నికైనట్లుగా ముస్లిం జె ఏ సి సభ్యులు,మండపేట జమియా మస్జిద్ అధ్యక్షులు ఎండి అతావుర్ రెహమాన్(రాయల్ అల్తాఫ్) తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పట్టణంలోని మశీదు కమీటి అధ్యక్షులు జె ఏ సి సభ్యులందరు కలసి సయ్యద్ ఇబ్రాహీం ను కన్వీనర్‌గా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కన్వీనర్ సయ్యద్ ఇబ్రాహీం మాట్లాడుతూ మండపేట ముస్లిం జె ఏ సి కన్వీనర్‌గా ఎంపిక చేసిన పెద్దలందరికీ ధన్యవాదాలు తెలియజేసారు. జె ఏ సి పటిష్టతకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ అల్ ఆమీన్ మస్జిద్ అధ్యక్షులు ఎండి రహీం, విజయలక్ష్మి నగర్ అక్సా మస్జిద్ అధ్యక్షులు షేక్ మౌలాలీ, సైదల్లి పేట హమ్జా మస్జిద్ అధ్యక్షులు ఎండి అర్షి,జమాఅతె ఇస్లామీ అధ్యక్షులు ఫారుఖ్ అలీ, ఏ పి జె చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ షేక్ మౌలానా, మండపేట జామియా మస్జిద్ కమిటీ కార్యదర్శి ఎండి కరీం ఖాదరి, జె ఏ సి సభ్యులు, జిల్లా నూర్ బాషా సంక్షేమ సంఘం అధ్యక్షుడు షేక్ ఇబ్రాహీం, గౌస్,చిన బాదుల్లా,మెకానిక్ కరీం,వహీద్,అబ్దుల్ హమీద్,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబానికి ప్రేమను పంచండి

సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ



**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-** పదవి విరమణ చేసిన తల్లిదండ్రు లకు వారి వారి పిల్లలు ప్రేమను పంచుతూ చూసుకోవాలని రామచంద్రపురం సిఐ వెంకటనారాయణ పేర్కొన్నారు. రామచంద్రపురం బలుసు కళ్యాణ మండపంలో మంగళవారం ఉదయం జరిగిన రామచంద్రపురం ఏ ఎస్సైలు గా పని చేసే పదవి విరమణ చేసిన బి.మల్లికార్జునరావు,పి. నాగార్జునరావు దంపతులకు పోలీసు శాఖ తరపున ఘనంగా సత్కారం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఉద్యోగ సమయంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్న తమ పేరెంట్స్ ను ముందుగా గుర్తించాల్సిన బాధ్యత పిల్లలపైనే ఉందన్నారు ఇరువురు ఎంతో ఆదర్శనీయమైన ఉద్యోగం చేసి పదవి విరమణ చేశారని మరెందరకో ఆదర్శనీయులుగా నిలిచారని సిఐ పేర్కొన్నారు. అలాగే ఎస్ఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ అందరితోటి స్నేహపూర్వకంగా ఉంటూ ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించిన ఏఎస్ఐ మల్లికార్జునరావు నాగార్జునల ఇరువురికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ద్రాక్షారామ ఎస్సై లక్ష్మణ్ ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఎమ్మెల్యే దాట్ల అధ్యక్షతన



**ముమ్మిడివరం విశ్వం వాయిస్ న్యూస్** స్థానిక నియోజకవర్గం పరిధిలో గల ఐ. పోలవరం మండలం మురముళ్ల లో జరిగిన "సుపరిపాలనలో తొలి అడుగు " కార్యక్రమం ముమ్మిడివరం నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ దాట్ల బుచ్చిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో దాట్ల బుచ్చిబాబు మాట్లాడుతూ క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జు, కో కన్వీనర్స్ రేపటి నుండి డోర్ టూ డోర్ వెళ్లి ఈ సంవత్సర కాలంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం గూర్చి ప్రజలకు వివరించి, ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని మై టిడిపి యాప్ ద్వారా నమోదు చేయాలని దాట్ల బుచ్చిబాబు క్లస్టర్, యూనిట్, బూత్, కో కన్వీనర్స్ కు సూచించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు చెల్లి వివేకానంద, రాష్ట్ర కార్యదర్శి మరియు నరసాపురం నియోజకవర్గ పరిశీలకులు గుత్తుల సాయి గారు, రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు గారు, ముమ్మిడివరం నియోజకవర్గ పరిశీలకులు కాలా సత్తిబాబు గారు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ మోకా ఆనంద సాగర్ గారు, రాష్ట్ర %బాజ% కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్ గారు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ టేకుముడి లక్ష్మణరావు గారు, డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు తాడి నరసింహారావు గారు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్స్ గొలకోటి దొరబాబు గారు, మందాల గంగ సూర్యనారాయణ గారు, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జులు, కో కన్వీనర్స్, వివిధ అనుబంధ విభాగల అధ్యక్షులు, నాయకులు,పార్టీ కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దివ్యాంగులకు, వృద్ధులకు స్వయంగా ఫింఛన్లు అందజేసిన కలెక్టర్

### ఎన్టీఆర్ భరోసా పథకం సామాజిక భద్రత

### జీవితానికి గౌరవప్రద మైన భరోసా: కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



అమలాపురం జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ : మంగళవారం స్థానిక పుర పాలక సంఘ 25 వ వార్డు 15వ సచివాలయ పరిధిలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ చేస్తున్న వార్డు సచివాలయ కార్యదర్శు లు ప్రభుత్వ ఉద్యోగులు ద్వారా ఇంటింటికి పింఛన్లు అందిస్తున్న ప్రక్రియను పరిశీలించారు అనంతరం వికలాంగులకు వృద్ధులకు స్వయంగా పింఛన్లను అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ పటిష్ట పర్యవేక్షణ, సమన్వయంతో సజావు గా పెన్షన్ల పంపిణీ జరుగు తోందన్నారు స్వర్ణాంధ్ర 2047 దార్శనికతకు అను గుణంగా ప్రత్యేక ప్రణాళికతో పీ4 వంటి వినూత్న విధా నాలను ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పురపాలక సంఘ పరిధిలో అన్ని కేటగిరీలు కలిపి మొత్తం 4,361 మందికి రూ కోటి 94 లక్షల 72 వేల పంపిణీ చేస్తున్నట్లు తెలి పారు. 25వ వార్డు నందు 193 మందికి రూ 8,51,500 లు కేటగిరీల వారీగా పంపిణీ జరుగుతోందన్నారు లబ్ధిదా రులకు పెన్షన్ మొత్తం సరైన విధంగా అందుతుందా లేదా? అనే విషయాన్ని అడిగి తెలు సుకున్నారు. ఎక్కడా ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా అత్యంత పారద ర్శకంగా, జవాబుదారీ తనం తో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెన్షన్ల మొత్తా న్ని లబ్ధిదారుల ఇళ్ల వద్దే అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమంలో ప్రజల సంతృప్తి స్థాయి మెరుగుపడేలా ప్రభుత్వ సేవలందించేందుకు కృషి చేస్తున్నట్లు వివరిం చారు. పెన్షన్ల పంపిణీపై నిరంతర పర్యవేక్షణ చేపట్టినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ చేయడం జరుగు తోందని, క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వ యంతో పనిచేసి ఇళ్ల వద్ద పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా చూస్తున్నారన్నారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులతో మాట్లాడి పెన్షన్లు అందుకో వడంలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా, సమయానికి అందుతోందా? అని అడిగి అభిప్రాయాలు తెలుసు కున్నారు. ఇటీ వల భర్త సామాజిక భద్రతా పింఛను పొందుతూ మరణిస్తే, భార్యకు తదుపరి నెల నుంచే పింఛను అందేలా స్పౌజ్ పింఛన్ కేటగిరీని ప్రవేశ పెట్టారన్నారు. కొన్ని సంద ర్భాలలో ఒకటో తేదీ సెలవు దినం వస్తే ఒకరోజు ముందు గానే పింఛన్లు పంపిణీ చేస్తు న్నామన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికు లు, మత్స్యకారులు, చర్మకా రులు, డప్పు కళాకారులు, హిజ్రాలు, హెచ్ఐవీ బాధి తులు, కళాకారులు వంటి సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో ఎన్టీ ఆర్ భరోసా అమలు చేయబడు తోందన్నారు. సచివాలయ ఇతర ఉద్యో గులతో పింఛన్ల పంపిణీని నిర్వహిస్తున్నార న్నారు. లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందజేస్తు న్నారన్నారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో ఉన్నవారు నేరుగా పింఛను అందు కోవడం జరుగుతుంద న్నారు. ఒకటో తేదీన ఏదైనా కారణం చేత పింఛను తీసు కోలేని వారికి తదుపరి ఒకటి లేదా రెండు రోజుల్లో మళ్ళీ పంపిణీ చేస్తారని లబ్ధిదారులు ఎవరు ఆందోళన చెందాల్సిన పనిలేదని తెలిపారు. చెల్లించ ని పింఛన్లకు సంబంధించిన కారణాలను సంక్షేమ సహా యకులు నిర్దేశిత తేదీలోపు ఆన్లైన్లో నమోదు చేస్తార న్నారు ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పురపా లక సంఘ కమిషనర్ నిర్మల్ కుమార్, డి ఆర్ డి ఏ, పి డి సాయి నాథ్ జయచంద్ర గాంధీ, తదితరులు పాల్గొ న్నారు.

## విద్యామిత్ర స్టూడెంట్ కిట్స్ ను పంపిణీ చేసిన ఎంపీ



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం అయినవిల్లిలంక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర స్టూడెంట్ కిట్స్ ను అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తగు ఫలితాలు వచ్చే దిశగా మంత్రి నారా లోకేష్ చర్యలు చేపట్టారని తెలిపారు. ఈ విద్యామిత్ర పథకానికి సర్వేపల్లి రాధాకృష్ణ పేరును పెట్టడం ద్వారా రాజకీయాలకు అతీతంగా దేశనాయకులను గౌరవించే విధంగా ఉండాలనేదే తమ ప్రభుత్వ విధానమని ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు.

## సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

ఎంపీ హరీష్ బాలయోగి



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** మోటారు వాహనాల పిట్నెస్ కొరకు ప్రభుత్వం నూతన విధానంలో వాహన దారులకు సమస్యలు ఉన్నాయని అంబేద్కర్ కోనసీమ జిల్లా రవాణా జే ఏ సీ ఇచ్చిన వినతి పత్రం మేరకే సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరమైన విధానం వల్ల వాహన యజమానులకు ఇబ్బందులు కలుగుతాయని కమిటీ సభ్యులు తెలిపారన్నారు. ప్రయివేట్ ఏజెన్సీల ద్వారా కాకుండా గతంలో మాదిరిగానే రవాణా శాఖ మరియు వాహన యజమానుల ద్వారా ఈ సర్టిఫికెట్ ల ప్రక్రియ కొనసాగించాలని కోరారన్నారు. ఈ నూతన విధానాన్ని కొంతకాలం అమలు కాకుండా చూసి వాహన యజమానులకు సహకరించాలని కోరారని కావునా దీనిపై సంబంధిత అధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని తెలపడంతో పాటు వాహన యజమానుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎంపీ హరీష్ తెలిపారు.

## ఎడిటర్ వాయిస్

# ఐక్యరాజ్యసమితి ఏం చేస్తోంది

కొన్నేళ్లుగా ప్రపంచంలో యుద్ధాలు వివిధ దేశాల మధ్య జరుగుతున్నా అడ్డు కోవలసిన యుఎన్ఓ అసలు పట్టించుకోకుండా ప్రేక్షక పాత్ర వహిస్తున్నదని ఆరోపణలు వస్తున్నాయి. నిజానికి ఇది వాస్తవం కూడా. ఈనెలలో ఇజ్రాయెల్-ఇరాన్‌ల మధ్య అత్యంత భయానకంగా మొదలైన యుద్ధాన్ని కూడా నిలువరించే ప్రయత్నాలను ఐరాస చేయడం లేదని విమర్శలు వస్తున్నాయి. మానవుని మనుగడ కోసం వనరులకు మరింతగా అవసరాలు తీర్చేందుకు పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకుని గ్రహాంతరాల కు వెళ్లి మరీ ఖనిజాలు, నీటి వనరులు తదితర ప్రకృతి వనరులు కనుగొనే ప్రయత్నం చేస్తుంటే అదే పరిజ్ఞానం వినియోగించుకొని భూమండలంలో కొన్ని దేశాలు యుద్ధం పేరుతో విధ్వంసం సృష్టి స్తూ మానవ వినాశనం కోరుకోవటం క్షమించరాని నేరంఅసలు యుద్ధం అంటేనే ఒక అనాగరిక చర్య. ఇలాంటి అనాగరిక వ్యవస్థలో వున్న కొన్ని దేశాలను యుద్ధం నివారించేందుకు మరికొన్ని మా నవ సంక్షేమ కార్యక్రమాలకు భిన్నంగా మారకుండా ఉండే లక్ష్యంతో అమెరికాలోని న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి (యుఎన్ఓ) ఏర్పాటైంది. అయితే కొన్నేళ్లుగా ప్రపంచంలో యుద్ధాలు వివిధ దేశా ల మధ్య జరుగుతున్నా అడ్డు కోవలసిన యుఎన్ఓ అసలు పట్టించుకోకుండా ప్రేక్ష క పాత్ర వహిస్తున్నదని ఆరోపణలు వస్తున్నాయి. నిజానికి ఇది వాస్తవం కూడా. ఇజ్రాయిల్, హమాస్, రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య సుమారు రెండేళ్లుగా జరుగు తున్న యుద్ధంలో ఆస్తి ప్రాణ నష్టాలు దా రుణంగా సంభవిస్తున్నా ఏ మాత్రం పట్టించుకోకపోగా ఈనెలలో ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య అత్యంత భయానకంగా మొదలైన యుద్ధాన్ని కూడా ఐరాస పట్టించుకు న్నట్టు కనిపించడం లేదు. పైగా రగులుతున్న రావణకాష్టంలో ఐరాసలో శాశ్వత సభ్యత్వం కలిగిన అగ్రదేశాలు మరింతగా ఆజ్యం పోస్తూ యుద్ధాన్ని ఉధృతం చేసే ప్రయత్నం చేయటం మరింత విషాదకరం. ఐక్యరాజ్యసమితి స్థాపనకు ముఖ్య కారణం పరిశీలిస్తే అసలు విషయాలు బోధపడతాయి. ఐరాస రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత 1945 అక్టోబర్ 24న అధికారికంగా ప్రారంభమైంది.

# మంగళగిరి జనవాణి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గిడ్డి

## తన కష్టాలను వెల్లడించిన నటి పాకీజా.. తక్షణమే స్పందించిన డిప్యూటీ సీఎం.. రెండు లక్షల రూపాయలు ఆర్థిక సాయం

**పి గన్నవరం విశ్వం వాయిస్ న్యూస్** విజయవాడ మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న జనవాణి కార్యక్రమంలో రెండో రోజులో భాగంగా, పి.గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలు, సమస్యల వెనక ఉన్న బాధను ప్రత్యక్షంగా తెలియజేసే అవకాశం పొందారు. గిడ్డి సత్యనారాయణ ప్రజల వినతులను కేవలం స్వీకరించడమే కాకుండా, వాటిని శ్రద్ధగా విని, ప్రతి ఒక్క సమస్యను సుదీర్ఘ దృష్టితో అర్థం చేసుకున్నారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకునే లక్ష్యంతో సంబంధిత శాఖల అధికారులతో వెంటనే ఫోన్ ద్వారా సంప్రదించి, బాధితులకు న్యాయం జరగేలా చొరవ చూపారు. ప్రజల సమస్యల పట్ల ఆయన చూపిన స్పందన, బాధ్యతాయుతమైన వైఖరి ప్రతి ప్రజాప్రతినిధికి ఆదర్శంగా నిలుస్తుంది. జనవాణి వేదికగా ప్రజల గొంతుకగా మారి, వారి జీవితాల్లో మార్పు తీసుకురావడానికి కొనసాగుతున్న ఈ ప్రయత్నంలో గిడ్డి సత్యనారాయణ పాత్ర ప్రశంసనీయం. ప్రజా



సమస్యలపై ఆయన చూపుతున్న ఆసక్తి, నిబద్ధత, మరియు తక్షణ చర్యలు జనసేన పార్టీ ప్రజల పక్షాన ఎంత దృఢంగా నిలుస్తుందో చాటిచెబుతున్నాయి.

**తక్షణమే స్పందించిన డిప్యూటీ సీఎం పవన్**

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన మానవతా హృదయాన్ని మరొక్కసారి చాటుకున్నారు ఇటీవల నటి వాసుకి (పాకీజా) తన కష్టాలను వివరిస్తూ ఒక భావోద్వేక వీడియోలు విడుదల చేశారు ఆ వీడియోను పవన్ కళ్యాణ్ చూసిన వెంటనే తక్షణం స్పందిస్తూ రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించారు ఈ ఆర్థిక సహాయం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రభుత్వం హరిప్రసాద్, పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కలిసి ఆ సహాయాన్ని ఆమె మంగళవారం నాడు చిక్కు రూపంలో అందించారు ఈ సాయం అందుకున్న నటి వాసుకి జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపింది ఈ కార్యక్రమం అనంతరం పీ గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ జనసేన పార్టీ నాయకులు ప్రభుత్వ విప్ హరీష్ ప్రసాద్ వారిని మర్యాదపరంగా కలుసుకుని సాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన జనసేన నాయకులు పాల్గొన్నారు

## జగన్‌ని కలిసిన మాజీ ఎంపీ చింతా అనురాధ



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్:** విజయవాడలోని తాడేపలి ్లలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని మంగళవారం అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ మర్యాదపూర్వకంగా కలిశారు.

## హెల్మెట్ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ధరించాలి....

**ఎస్సై తిరుమల రావు.**



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లవరం ఎస్సై తిరుమల రావు మంగళవారం ద్విచక్ర వాహణదారులకు హెల్మెట్ దాని ప్రాముఖ్యత, రోడ్డు భద్రతా , తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ సందర్భంగా ఎస్ఐ తిరుమలరావు మాట్లాడుతూ రోడ్డుపై ద్విచక్ర వాహనం మీద ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం ద్వారా ఎస్సై వాహనదారులకు తగు సూచనలు చేశారు.

## గత కష్టాలను గుర్తు చేస్తున్న ప్రస్తుత "రాయవరం రహదారి"

### పాదచారులు,ద్విచక్ర వాహనదారులు విద్యార్థులకు సైతం తప్పని తిప్పలు

### పరిష్కారం చూపించాలని స్థానికుల గగ్గోలు

**రాయవరం,విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్ :** కొంతకాలం క్రితం రహదారి పరిస్థితి ఈ విధంగా ఉండేది అని చెప్పడానికి, ఆనవాలుగా ఈ భాగాన్ని మరమ్మత్తులు చేయకుండా వదిలి పెడుతున్నారా.? అన్నట్టుగా కనబడుతుంది ఈ రహదారి భాగం. మండల కేంద్రమైన రాయవరంలోని టెలిఫోన్ ఎక్చేంజ్ కార్యాలయం ఎదుట ఉన్న రహదారిని పూర్తి స్థాయిలో నిర్మాణం చేసి కొంతకాలమే గడుస్తున్నప్పటికీ, నాణ్యతా లోపమో, నాసి రకపు పనితనమో కారణం ఏదైనా కావచ్చు కానీ లోపం మాత్రం స్పష్టంగా కనబడుతుంది, కొన్ని రోజుల క్రితమే పలు ప్రాంతాల్లో రహదారి పాడవగా, సంబంధిత అధికారులు మరమ్మతులు చేయించగా, ఆనతి కాలంలోనే ఈ భాగం పాడవడంతో అధికారుల పనితీరుపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రహదారిలో ముఖ్యంగా ఒక ప్రాంతంలోనే ఎక్కువగా గుంతలు గా ఏర్పడున్నప్పటికీ, తాత్కాలిక ఉపశమనంగా మాత్రమే రహదారి మరమ్మతులు చేపడుతున్నారు, కాగా పూర్తిస్థాయి వర్షాలు రాకమునుపే రహదారి తీరు ఇలా ఉంటే, భారీ వర్షాలు కురిస్తే పరిస్థితి ఏమిటని పాద చారులు,ద్విచక్ర వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా రహదారి వెంబడి భారీ వాహనాల రాకపోకలతో ఏర్పడిన గుంతలలో ని నీరు బురదగా



మారడంతో, ప్రతి మంగళవారం గ్రామంలో జరిగే సంత మార్కెట్ కు వెళ్లే వినియోగదారులతో పాటు, దగ్గరలో ఉన్న ప్రైవేట్ పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు సైతం బురద తో అవస్థలు పడుతున్నారు, ఈ సమస్యపై మౌనం వీడి నాణ్యమైన పద్ధతిలో ,పూర్తిస్థాయిలో పరిష్కారం చూపాలని అధికారులను స్థానికులు కోరుతున్నారు.

## కలెక్టర్ ఆదేశాలపై అక్రమ ఇసుక రీచ్‌లపై అధికారులు దాడులు

### రెండు జెసిబిలను సీజ్ చేసిన కొత్తపేట ఆర్టీవో శ్రీకర్

### మూడు లారీలను సీజ్ చేసిన రామచంద్రాపురం ఆర్డీవో అఖిల

**అమలాపురం, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లో అక్రమ ఇసుక తవ్వకాలు నిర్వహిస్తున్నట్లు మాధ్యమాలలో వస్తున్న ప్రచారాలపై జిల్లా వ్యాప్తంగా ఉన్న ఇసుకరీచులను తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని ఆయా డివిజన్ల అధికారులు ను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు ఈ క్రమంలోనే మంగళవారం కే గంగవరం మండలం పరిధిలోని మసకపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 8 లో ఏటిగట్టు వద్ద అక్రమంగా గొంద్రు మట్టిని మూడు లారీలతో తరలిస్తుండగా రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల లారీలను సీజ్ చేశారు అలాగే పి గన్నవరం నియోజకవర్గం లో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నట్లు సమాచారం రావడంతో జిల్లా కలెక్టర్ వారిచ్చిన ఆదేశాల మేరకు కొత్తపేట ఆర్డిఓ పి శ్రీకర్ ఇసుక రీచ్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు తొలత స్థానిక మండలం పరిధిలోని మానేపల్లి శివారు పెదకందాల పాలెం లో ఫిసికరీచులు ఆయన ఆకస్మికంగా తనిఖీ




చేశారు తదుపరి మానేపల్లి గ్రామం వద్ద నదిలో ఇసుక రీచ్ లను తనిఖీ చేయగా ఇటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా పుస్తక తవ్వకాలు నిర్వహిస్తున్న రెండు జెసిబిలను సీజ్ చేసినట్లు తెలిపారు అధికారులు సీజ్ చేసిన లారీలను మరియు జెసిబిలను జిల్లా గనులు భూగర్భ శాఖకు అప్పగించినట్లు తెలియజేశారు ఈ తనిఖీలలో తాసిల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, వీఆర్వోలు, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు

## ముస్లిం జె ఏసీ ఎవరికి లాభం కోసం...

మైనార్టీ సమస్యలపై ఏం సాధించారు,ఖాబరస్తాన్ హామీ ఏమైంది...?

షేక్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ అలీ ఖాన్ బాబా...



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట ముస్లిం జె ఏ సి ఎవరికి లాభం కోసం ఏర్పాటు అయిందో ముస్లిం లకు చెప్పాలని షేక్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ అలీఖాన్ బాబా ప్రశ్నించారు. ముస్లిం మైనార్టీ ల సమస్యలపై ఏదైనా సాధించారా అంటూ నిలదీశారు.ఎన్నికల ముందు ముస్లిం లకు అవసరమైన స్మశాన వాటికకు స్తలం ఇస్తామని ఇచ్చిన హామీనీ సాధించారా అంటూ ఆయన ప్రశ్నించారు. అధికార పార్టీకి అనుకూలంగా పనిచేసేందుకు ఏర్పాటు చేసుకున్నారా అని ఆయన ప్రశ్నించారు.జేసియా ముస్లిం హక్కుల గురించి పోరాడే ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో కూటమి నాయకులు ఖాబరస్తాన్ ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. దానిపై పోరాటం చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా ముస్లిం లకు వ్యతిరేకం గా బిజెపి వక్ఫ్ బోర్డు బిల్లు ప్రవేశ పెడితే దానిపై ఈ మండపేట జేఏసీ నాయకులు కానీ మండపేటలో ఉన్న నాలుగు మసీదుల్లో ఉన్న కమిటీ సభ్యులు కానీ స్పందించకపోవడం హాస్యాస్పదంగా వుందని ఎద్దేవా చేశారు. ఏదో రాజకీయ లబ్ధి కోసం ఈ జేఏసీ ఏర్పాటు చేసినట్లు ఉందన్నారు. జేఏసీ ఏర్పాటు చేసి ముందు నాలుగు మసీదులు వున్న జమాత్( ప్రజలను) కూర్చోబెట్టి చర్చించి జేఏసీ సభ్యులు ఎన్నుకోవాలన్నారు. ఏదో నలుగురు మసీదు కమిటీలు కూర్చుని ఒక జేఏసీగా ఏర్పడడంపద్ధతి కాదన్నారు. జేఏసీ అంటే ముస్లిం హక్కుల పరిరక్షణ కోసం పార్టీలకు, జమాత్ లకు అతీతంగా ముస్లిం హక్కుల కోసం పోరాడితే చాలా సంతోషమని పేర్కొన్నారు.ఈ జేఏసీఅధికార పార్టీకి అనుకూల వర్గం లా వుందని విమర్శించారు.పార్టీలు పక్కన పెట్టి జమాత్ లు పక్కన పెట్టి ఒక జేఏసీగా ఏర్పడాలనుకున్నప్పుడు నాలుగు మసీదు లలో సాధారణ ముస్లిం లను సమావేశం నిర్వహించి ఒక జేఏసీగా ఎన్నుకుంటే మంచిదనీ హితవు పలికారు.

## ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్ర కీలకం

**ఏరియా ఆసుపత్రి వైద్యులకు ఘన సన్మానం**



**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్ర కీలకమని, వారి నిస్వార్థ సేవలు వెలకట్టలేనివని కూటమి పార్టీ సీనియర్ నాయకులు,రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు.జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా రామచంద్రపురంలోని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ తోపాటు పలువురు వైద్యులను మంగళవారం దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ వైద్యవృత్తి అతి పవిత్రమైనదని, దేవుని తర్వాత వైద్యులకే ప్రతి ఒక్కరూ చేతులెత్తి నమస్కరించి గౌరవిస్తారన్నారు.కరోనా మహమ్మారి విపత్కర సమయంలో ఎనలేని సేవలందించిన డాక్టర్లకు, వైద్య సిబ్బందికి ప్రజలు రుణపడి ఉంటారన్నారు. కరోనా విది నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన డాక్టర్లకు ఘన నివాళులు అర్పించారు. ప్రాణదాతలైన వైద్యులపై అక్కడక్కడా దాడులు చేయడం ఏమాత్రం క్షమార్హం కాదన్నారు. సమాజం క్షేమం కోరుతూ ఆరోగ్యవంతమైన సమాజం కోసం డాక్టర్లు కీలకపాత్ర పోషిస్తున్నారని, వారిని గౌరవించుకోవడం మన కనీస బాధ్యత అన్నారు.ఆరోగ్య భారత్, ఆరోగ్యాంధ్రప్రదేశ్ కు వైద్యులే ప్రధాన భూమిక పోషించాలని ఈ సందర్భంగా కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన ఏడాది కాలంలో ప్రజారోగ్య రంగాన్ని బలోపేతం చేశామని ఈ సందర్భంగా గుర్తు చేశారు.తమ సేవలను గుర్తించి సత్కరించిన వాసంశెట్టి సత్యంకు,కూటమి నాయకులకు వైద్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్,కూటమి పార్టీ నాయకులు,పలువురు వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యా మిత్ర స్టూడెంట్స్ కిట్స్‌ను పంపిణీ

అల్లవరం ఎంపీపీ, జడ్పీటీసీ.



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం తూర్పులంక జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర స్టూడెంట్స్ కిట్స్ పంపిణీలో భాగంగా మంగళవారం తూర్పులంక హైస్కూల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లప రాజు అధ్యక్షతన "యూనిఫామ్ డిస్ట్రిబ్యూషన్" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అల్లవరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు యిళ్ల శేషగిరి రావు , అల్లవరం జడ్పిటిసి సభ్యురాలు గౌతమి మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి విద్యారంగం అభివృద్ధికి కృషి చేయాలని, గత సంవత్సరం పదో తరగతి విద్యార్థులు 100% స్ట్రైక్ రేట్ తో పాసై మండలంలో రెండో స్థానం లో నిలిచిన తూర్పులంక హై స్కూల్ ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ సంవత్సరం కూడా మంచి ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. జడ్పిటిసి కొనుకు గౌతమి మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలియజేశారు. ఈ పాఠశాల అభివృద్ధికి మౌలిక సదుపాయాలు కల్పనకు నా వంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ కె.వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ కడలి గంగాజలం, కొనుకు మహేష్, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ శ్రీమతి జల్లి దుర్గ, ఎస్ఎంసి సభ్యులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మీడియా పై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్** ప్రజాస్వామ్యం లో నాలుగో స్థంభమైన మీడియా స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ ,దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ది అసోసియేషన్ ఆఫ్ జర్నలిస్ట్ అంబాజీపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పళ్ల సూర్యప్రకా శరావు ( బాబ్జి ) , ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కోశాధికారి మట్టపర్తి శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి పిల్లి శేఖర్ లు డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై బి.ఆర్.ఎస్ ప్రేరేపిత నాయకులు నిజాలను నిర్భయంగా వెలుగు లోకి తీసుకొని వచ్చే మహా న్యూస్ చానల్ కార్యాలయంపై జరిపిన దాడిని ఖండిస్తూ పి.గన్నవరం నియోజకవర్గంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా,అంబాజీపేట ప్రెస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మహా న్యూస్ రిపోర్టర్ సీహెచ్. నాగేశ్వరరావు అధ్యక్షతన స్థానిక సెంటర్ నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా, పలువురు వక్తలు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ మీడియా ఛానల్, పత్రికా కార్యాలయాలపై జరిగిన దాడులను ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు చోటు లేదని అభిప్రాయపడ్డారు. బెదిరింపులు, దాడులతో మీడియాను కట్టడి చేయాలనే ఆలోచన మంచిది కాదని, ప్రజలు, సమాజం ఇలాంటి దాడులను ఆమోదించదని స్పష్టం చేశారు. మీడియా పై దాడులు అంటే ప్రజాస్వామ్యంపై దాడి,అని వ్యవస్థలో బలహీన రాజకీయాలకే ఇది నిదర్శనమన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పి. గన్నవరం సీఐ ఆర్.భీమరాజు, అంబాజీపేట ఎస్సై కె.చిరంజీవికు అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు సీఎన్. మూర్తి, జుత్తుక రాంప్రసాద్,మాలే దుర్గా ప్రసాద్,కోన సత్తిబాబు, మద్యంశెట్టి శ్రీనివాస్,జల్లి విక్టర్ కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు చైతన్య,గుత్తుల ఏడుకొండలు,మట్టపర్తి రాము, తదితరులు పాల్గొన్నారు.


## ఇష్టానుసారంగా ప్రైవేట్ కేబుల్ నెట్వర్క్ గోతులు...

బాధ్యతతో అనుమతులు చూపించమన్న ప్రజలు...



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల మండపేట పట్టణంలో కలువపువ్వు సెంటర్ నుండి కే పి రోడ్ లలో 3 రోజులుగా ప్రైవేట్ కేబుల్ నెట్వర్క్ వారు తమ ఇష్టానుసారం దృఢంగా ఉన్న సిమెంట్ రోడ్ ను డ్రిల్లింగ్ ట్రాక్టర్ మిషన్ తో గోతులు పెట్టి పాడుచేస్తున్న వారిని కే పీ రోడ్ లో గల రావి చెట్టు దగ్గర నివాసం ఉంటున్న నివాసిస్తులు తమ ఇంటి ముందు గోతులు పెట్టడాన్ని గమనించి వారిని నిలువరించి మీ వద్ద మున్సిపల్ మరియు ఆర్ %఑% బి అధికారులిచ్చిన అనుమతులు ఉన్నాయా అని అడుగగా సమాధానం చెప్పలేక నీళ్లు నమిలిన ప్రైవేట్ కేబుల్ వర్తకులు. అనుమతులు మీ వద్ద లేకుండా ఎలా మీరు ప్రజల ఆస్థిని మీ ఇష్టానుసారం తవ్వుతున్నారని బాధ్యతతో అడిగిన ఆ నివాసిస్తుడికి ఆధారాలు చూపించలేక అక్కడ నుంచి జారుకుని వేరే చోట తవ్వుతున్న ప్రైవేట్ కేబుల్ వారికి అదే చేధు అనుభవం ఎదురవడం జరిగింది. ఇది గమనించిన కే. పి. రోడ్డు లో నివాసం ఉంటున్న నివాసితులు అసహనంతో భాహాటంగానే ఆర్ %఑% బి మరియు మున్సిపల్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు అని ప్రశ్నిస్తున్నారు. అనుమతులు లేకుండా రోడ్డులు తవ్వేయడమే కాకుండా ఆ గోతుల్లోంచి బయటకు తీసిన మట్టిని అక్కడే వదిలేయడంతో రెండు రోజులుగా వస్తున్న వర్షానికి రోడ్డంతా బురధ పాకడంతో వాహనదారులు పాదచారులు ఆ బురధలో జారి యాక్సిడెంట్ లకు గురవుతున్నా పట్టించుకోకపోవడం, ప్రైవేట్ కేబుల్ నెట్వర్క్ వారికి సంబంధిత డిపార్ట్మెంట్ వారు అనుమతులిచ్చిన పత్రాలు కూడా లేకపోవడం చూస్తుంటే పాలకపక్ష కౌన్సిల్ మరియు కూటమి నేతలకు ప్రజల సంరక్షణ గుర్తుందా అంటూ భాహాటంగానే చర్చించుకుంటున్నారు.

## కత్తిపూడి కార్యదర్శిగా వేణుమధుశేఖర్ నియామకం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడి మేజర్ పంచాయతీ నూతన కార్యదర్శిగా నిమ్మగడ్డ శ్రీవేణు మధు శేఖర్ నియమితులు అయ్యారు. ఈయన ఎస్.అన్నవరం ఆ తర్వాత బెండపూడి పంచాయతీలో విధులను నిర్వర్తించి సాధారణ బదిలీల్లో భాగంగా ఈయన కత్తిపూడి పంచాయతీ కార్యాలయంలో సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఎన్.డి.ఏ. ప్రభుత్వ పాలనలో ఈ పంచాయతీలో కొన్ని నెలలుగా తాత్కాలిక కార్యదర్శులతో పరిపాలన కొనసాగుతున్న నేపథ్యంలో ఎట్టకేలకు పూర్తి స్థాయి బాధ్యతలను మధు శేఖర్ స్వీకరించారు.ఆయన బాధ్యతలు స్వీకరించిన అనంతరం పంచాయతీ కార్యాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించగా, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మధు శేఖర్ మాట్లాడుతూ "ప్రజలకు అందుబాటులో ఉండేలా గ్రామ పరిపాలనను ప్రాధాన్యతతో ముందుకు తీసుకెళ్తాను. పారిశుధ్యం, చెత్త నిర్వహణ, తాగునీరు, రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలపై దృష్టి సారిస్తాను. గ్రామస్తుల సహకారంతో ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దే లక్ష్యంతో కృషి చేస్తాను." అని చెప్పారు. ఈ సందర్భంగా నూతన కార్యదర్శి నిమ్మగడ్డ శ్రీవేణు మధు శేఖర్ ను స్థానిక నాయకులు, సర్పంచ్ కొల్లు వెంకట సత్యనారాయణ, ఉప సర్పంచ్ గౌతు సుబ్రహ్మణ్యం (నాగు), పంచాయతీ వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు

## సమాజానికి డాక్టర్ల సేవలు ఎనలేనివి

**డాక్టర్స్ దే సందర్భంగా డాక్టర్లను సత్కరించిన లయన్స్ క్లబ్ ప్రతినిధులు**



**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలంలోని తాళ్ళరేవు పరిసర ప్రాంత ఆర్.ఎం.పి డాక్టర్లను, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్ల సిబ్బందిని మంగళవారం డాక్టర్స్ దే సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మండలంలోని పలువురు డాక్టర్లను కలిసి డాక్టర్స్ దే శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. డాక్టర్స్ దే సందర్భంగా సమాజానికి డాక్టర్లు మంచి సేవలు అందిస్తున్నారని, గ్రామాలలో కానీ ప్రభుత్వ ఆసుపత్రులలో కానీ డాక్టర్ల చేస్తున్నసేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాళ్ళరేవు లయన్స్ క్లబ్ రీజియన్ చైర్ పర్సన్ బిల్లకుర్తి శ్రీనివాస రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ (బాబి), అమలాపురం పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు వాడ్రేవు వీరబాబు, మండలంలోని ఆర్ఎంపీ డాక్టర్లు, ప్రజా ప్రతినిధులు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం విజయవంతం చేయండి



**తాళ్లరేవు, ముమ్మిడివరం నియోజకవర్గం, విశ్వం వాయిస్:** నేటినుండి జరగబోయే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ నాయకత్వ లక్షణాలను అలవర్చుకుని ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని –ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు సూచించారు. ఐ పోలవరం మండలం పరిధిలోని మురమళ్ళ పార్టీ కార్యాలయం దగ్గరలో గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపంలో పార్టీ నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో రేపటి నుండి ప్రతి గ్రామంలో మండల,గ్రామ అధ్యక్షులు,క్లస్టర్,యూనిట్,బూత్ ఇంచార్జి లు కలిసి ఇంటి ఇంటికి తీరుగుతూ గ్రామాల్లో సమస్యలు పరిష్కారానికి నాయకులు,కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. గ్రామస్థాయిలో పూర్తికాని పనులను, మండల స్థాయి దృష్టికి తీసుకురావాలని అన్నారు. కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమానికి తాళ్లరేవు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు, రాష్ట కమిటీ మండల కమిటీ, గ్రామ కమిటి అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జి ,కో కన్వీనర్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## .రైతు సంక్షేమమే-కూటమి ప్రభుత్వ లక్ష్యం...

.... రైతుల ఖాతాలో ప్రతి పైసా జమ చేస్తాం.

....- రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్- కదలి ఈశ్వరి.



**కాకినాడ రూరల్: విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం బకాయి ఉన్న ధాన్యం కొనుగోలు సొమ్ములను జమ చేస్తుందని రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ మరియు జనసేన పార్టీ ఉభయగోదావరి జిల్లాల కన్వీనర్ జనసేన మహిళా నాయకురాలు కదలి ఈశ్వరి అన్నారు. ఈ విషయాన్ని ఆమె కాకినాడ నియోజకవర్గం కాకినాడ రూరల్ రమణయ్యపేట పంచాయతీలో ఉన్న ఆమె నివాసం నుండి మీడియా ద్వారా తెలియజేశారు. సోమవారం నాడు విజయవాడలో జరిగిన రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ల సమావేశంలో రైతులకు బకాయి ఉన్న ధాన్యం సొమ్ములు చెల్లించాలని తీర్మానించినట్లు తెలిపారు. సమావేశంలో కమిషనర్ స్పందిస్తూ తక్షణమే రైతులకు ధాన్యం కొనుగోలు బకాయి రూ. 300 కోట్లు చెల్లించనున్నట్లు మిగిలిన రూ. 600 కోట్లను కూడా రెండు మూడు రోజులలో రైతుల ఖాతాలో జమ చేస్తామని తెలియజేశారన్నారు. రైతులెవరు ఆందోళన చెందవద్దని రైతులకు ధాన్యం పై రావాల్సిన ప్రతి పైసా అందుతుందన్నారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం అని ఆమె అన్నారు.

## గండేపల్లి డిప్యూటీ ఎంపీడీవోగా ఐ.ఎన్. శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** గండేపల్లి మండల డిప్యూటీ ఎంపీడీవోగా ఐ.ఎన్. శ్రీనివాస్ మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఇతర ప్రజాప్రతినిధులు మరియు అధికారులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.కాకినాడ జిల్లా పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్, పదోన్నతితో గండేపల్లి మండలానికి బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయనను మండలంలోని వివిధ గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు.పనితీరు విషయంలో ఆయన మాట్లాడుతూ, పంచాయతీరాజ్ శాఖ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం, ఇంటి పన్నుల వసూలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి తదితర అంశాలపై త్వరితగతిన చర్యలు చేపడతామన్నారు. ప్రజల సమస్యలకు పరిష్కార మార్గాలు చూపడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# మెట్టలో పుణ్యక్షేత్రంను నిర్మించడం సంతోషదాయకం

**ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ**



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్ర అరుణాచలం గా ప్రసిద్ధిగాంచిన శ్రీ అపీత కుచాంబ సమేత అరుణాచలేశ్వర స్వామి ఆలయాన్ని కాకినాడ జిల్లా మెట్ట ప్రాంతమైన ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ప్రత్తిపాడు మండలం రాచపల్లిలో ఎంతో వైభవంగా నిర్మించడం భక్తులకు ఎంతో సంతోషదాయకమని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ తన హర్షాన్ని వ్యక్తం చేశారు. జగ్గంపేట, పెద్దాపురం శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ, నిమ్మకాయల చినరాజప్పలతో కలిసి ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మంగళవారం ఈ ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ నెల 4 నుండి 7 తారీఖు వరకు ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు, లక్ష్మీ, గణపతి హెూమాలు, వివిధ సంగ్రహణాలను భారీ ఎత్తున నిర్వహించ నున్నారు. శ్రీ దక్షిణామూర్తి స్వామి, శ్రీలక్ష్మి హయగ్రీవ స్వామి, శ్రీ సూర్య భగవాన్, శ్రీ కాలభైరవ, భారతమాత సహిత మహా శివ భక్తులైన 63 మంది నయనార్ల విగ్రహాల ప్రతిష్టా కార్యక్రమాలు కూడా నిర్వహించ నున్నారు. ఈ నేపథ్యంలో ఆలయ అభివృద్ధి సంఘం ఆహ్వానం మేరకు ఆయా ఏర్పాట్లను తిలకించేందుకు ఆ ఇరువురు ఎమ్మెల్యేలతో కలిసి సత్యప్రభ కూడా తరలి వెళ్లారు. విగ్రహ ప్రతిష్టా కార్యక్రమ విశేషాలను ఆలయ కమిటీ పెద్దలను ఎమ్మెల్యేల త్రయం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ ... ఆలయ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న ఆలయ కమిటీని అభినందిస్తున్నా మన్నారు. మన ప్రాంతంలో ఇంత గొప్ప ఆలయ నిర్మాణం, వివిధ పూజా కార్యక్రమాల్లో భాగస్వాములై అరుణాచలేశ్వర ఆలయ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలియ జేస్తున్నాను అన్నారు. ఆలయ అభివృద్ధిలో నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని సద్భక్తితో ఎమ్మెల్యే సత్యప్రభ ప్రకటించారు. అలాగే రౌతులపూడి మండలం, బలరామపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ పాదాలమ్మ అమ్మ జాతర ఉత్సవం సందర్భంగా పాదాలమ్మను దర్శించుకుని ఎమ్మెల్యే సత్యప్రభ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సామాజిక భద్రత – ఎన్.టి.ఆర్. భరోసా పింఛన్ల పంపిణీలో భాగంగా ప్రత్తిపాడు గ్రామంలోని వృద్ధులకు, వికలాంగు లకు, ఒంటరి మహిళలైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే పింఛన్లను లాంఛనంగా పంపిణీ చేశారు.

**రూ. 1.60 కోట్ల తారు రోడ్డుకు శంఖుస్థాపన**

నియోజకవర్గంలోని రౌతులపూడి మండలం రాజవరం నుండి గంగవరం, దిగువ శివాడ గ్రామాలకు రూ. 1.60 కోట్ల నిధులతో నిర్మించనున్న తారు రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కొబ్బరికాయ కొట్టి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా పునర్నిర్మాణ పరిష్కారానికి నోచుకోని ఎన్నో రహదారులను ఎన్.డి.ఏ. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పునర్నిర్మిస్తూ ఉన్నామని అన్నారు. అందులో భాగంగానే ఈ రహదారిని కూడా నిర్మించబోతున్నామని చెప్పారు. నియోజకవర్గంలో దెబ్బతిన్న ప్రతి రహదారిని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, ప్రత్తిపాడు నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త మేడిశెట్టి సూర్యకిరణ్ (కత్తిపూడి బాబీ), పార్టీ జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు కరణం సుబ్రహ్మణ్యం, ఎన్డీఏ కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ ఏడాది సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటా ప్రచారానికి అవగాహన



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సాధించిన విజయాలను, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అవగాహనం కల్పించే ఉద్దేశంతో తొలి అడుగు ఇంటింటా ప్రచార కార్యక్రమం ప్రారంభించబోతోంది. ఈ మేరకు జగ్గంపేటలోని గోకవరం రోడ్డులోని సాయి బాలాజీ ఫంక్షన్ హాలులో అవగాహన సదస్సు జరిగింది.ఈ సమావేశానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులు బూత్ ఇన్చార్జిలు గ్రామ పార్టీ అధ్యక్షులు సర్పంచులు ఎంపీటీసీలు అలాగే నియోజకవర్గ పరిశీలకులు శీలం వెంకటేశ్వరరావు గత ఎన్నికల అబ్జర్వర్లు గొర్ల సునీత తంగేళ్ల హరి కిషోర్ (బాబు) ముఖ్యంగా పాల్గొన్నారు.జులై 2వ తేదీ నుండి 30వ తేదీ వరకు నెలరోజులపాటు నిర్వహించబోయే ఈ ఇంటింటా ప్రచారంలో కూటమి ప్రభుత్వం ఏడాదిలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి వివరించాలి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం చేసిన సేవలు, భవిష్యత్తులో చేయబోయే పథకాలు సవివరంగా తెలియజేయాలి. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళే బాధ్యత మనపై ఉంది అని తెలిపారు.ప్రధానంగా, ఎన్టీఆర్ భరోసా పింఛన్ మొత్తాన్ని రూ.4000కు పెంచడం, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, గృహిణులకు ఉచిత మూడు సిలిండర్ల పథకం, తల్లులకు తల్లికి వందనం ద్వారా ప్రతి బిడ్డకు రూ.13,000 మంజూరు, మత్స్యకార భరోసా, ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు పథకం, జులై నెలలో కేంద్ర ప్రభుత్వ సహాయంతో కలిపి అన్నదాత సుఖీభవ సూపర్ సిక్స్ పథకాలు వంటి ముఖ్య అంశాలను ఇంటింటా వెళ్లి వివరించాలని నెహ్రూ సూచించారు.ప్రచారం సమయంలో కూటమి ప్రభుత్వం ఇవ్వబోయే కరపత్రం పాటు, నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేకంగా తయారు చేసిన కరపత్రాలను కూడా పంపిణీ చేయాలని సూచనలిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలపై పూర్తి అవగాహన కల్పించడమే కాక, వారి అభిప్రాయాలను సేకరించేందుకు కూడా అవకాశం కల్పించబడుతుంది.ప్రజల మద్దతు దిశగా నెలరోజులపాటు పటిష్టంగా సాగబోయే ఈ ఇంటింటా ప్రచారం, ప్రభుత్వ విశిష్ట సంకల్పాలను గ్రామగ్రామాన చాటి చెప్పడానికి ప్రధాన వేదికగా నిలవనుందని ఆయన తెలియజేశారు. ఈ సదస్సులో ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, అడపా భరత్ బాబు, పుష్కర ప్రాజెక్ట్ చైర్మన్ అడబాల భాస్కర్ రావు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, మంగరౌతు రామకృష్ణతో పాటు పెద్ద సంఖ్యలో క్లస్టర్ ఇంచార్జులు, బూత్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఫస్ట్ ర్యాంక్ విద్యార్థులకు మాజీ సర్పంచ్ మీసాల తాతారావు ప్రతిభ అవార్డ్స్



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లాలోని జగ్గంపేటలో మాజీ పంచాయతీ సర్పంచ్ స్వర్గీయ మీసాల తాతారావు జయంతిని పురస్కరించుకొని విశేష కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గంపేట ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సత్కరించారు.మీసాల తాతారావు సతీమణి మీసాల బంగారమ్మ చేతుల మీదుగా విద్యార్థులు లక్కాకుల నందిని (549 మార్కులు), అడపా సామ్యూల్ (479 మార్కులు)లకు ఒక్కొక్కరికి రూ. 5,000 నగదు పురస్కారాలు అందజేశారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. మీసాల బంగారమ్మ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం తాతారావు జయంతి రోజున పదో తరగతిలో మండలంలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు ప్రతిభా అవార్డులు అందించడం పరంపరగా కొనసాగుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో లక్కాకుల శీను, వెంట్రాప్రగడ రమేష్, జాజుల అచ్యుత్, రిటైర్డ్ డ్రిల్ మాస్టర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు విజయవంతం చేయాలి....




**కాకినాడసిటీ:విశ్వం వాయిస్ న్యూస్** రాష్ట్రవ్యాప్తంగా జూలై 2వ తేదీ నుంచి ప్రారంభమయ్యే "సుపరిపాలనలో తొలి అడుగు" ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ గారు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఒక సంవత్సరం కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిందని తెలిపారు. ఈ కార్యాచరణ ఫలితాలను ప్రజల్లోకి చైతన్యవంతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. 2014-2019లో అభివృద్ధి, సంక్షేమం రెండూ చేసినా, ప్రజలకు చెప్పలేకపోయిన కారణంగా 2019లో పార్టీకి నష్టం కలిగిందని గుర్తుచేశారు. ఈసారి అలాంటి పొరపాటు జరగకూడదని, ప్రతి మంచి పనిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. వైసీపీ హయంలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిందని, కానీ ఇప్పుడు పారిశ్రామిక వేత్తలు తిరిగి విశ్వాసంతో రూ.9,340 కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నారని తెలిపారు. వీటి ద్వారా 8.5 లక్షల ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందన్నారు. గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రావడం ఉద్దేశపూర్వక పాలన ఫలితమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే అతిపెద్ద స్థాయిలో %-% 64 లక్షల మందికి పింఛన్లు అందిస్తుండగా, ఇందుకు ఏడాదికి రూ.34,000 కోట్లు ఖర్చువుతున్నట్లు చెప్పారు.

సూపర్ 6 హామీలలో భాగంగా: తల్లికి వందనం: 67.27 లక్షల విద్యార్థులకు నగదు జమ

దీపం-2: ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు

ఉచిత బస్సు ప్రయాణం: ఆగస్టు 15 నుంచి మహిళలకు అమలు

డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ

అన్నదాత సుఖీభవ, మత్స్యకార భరోసా (రూ.250 కోట్లు)

204 అన్నా క్యాంటీన్లు %-% రూ.5కే నాణ్యమైన భోజనం

అర్చకులకు, నాయీ బ్రాహ్మణులకు, పాస్టర్లకు, ఇమామ్ మౌజన్లకు గౌరవ వేతనాలు అందిస్తున్నట్లు వెల్లడించారు.

ప్రతిపక్ష హెూదా లేని పార్టీలు రాష్ట్రంపై విష ప్రచారం చేస్తూ, కుల, మతాల పేరిట రెచ్చగొడుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ప్రస్తుతం జరుగుతున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లి, 2029 ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

జూలై 2 నుండి ప్రారంభమయ్యే "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా పార్టీ శ్రేణులకు సూచించారు.

## .దేశ నిర్మాణంలో చార్టెడ్ అకౌంటెంట్స్ పాత్ర కీలకం....



**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** దేశ నిర్మాణంలో చార్టర్డ్ ఎకౌంటెంట్స్ కీలక పాత్రను పోషి స్తున్నారని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్ట్ ఎకౌంటెంట్స్ కాకినాడ బ్రాంచ్ చైర్మన్ తాళ్ళూరి శ్రీనివాసరాజు పేర్కొన్నారు. కాకినాడ ఎన్.ఎఫ్.సి.ఎల్. రోడ్లోగల ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్జ్ ఎకౌంటెంట్స్ కాకినాడ బ్రాంచ్ కార్యాలయంలో సి.ఎ దే ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బాగంగా తొలుత సి.ఎ. జెండాను కాకినాడ బ్రాంచ్ చైర్మన్ తాళ్ళూరి శ్రీనివాసరాజు ఎగురవేసారు. ఈసందర్భంగా తాళ్ళూరి శ్రీనివాసరాజు సభ్యులకు సి.ఎ. దే శుభాకాంక్షలు తెలియజేసారు. రోటరీ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంలో ఏర్పాటు చేసిన మెగా బ్లడ్ డోనేషన్ క్యాంప్ ను ఇండియాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్ట్ ఎకౌంటెంట్స్ కాకినాడ బ్రాంచ్ చైర్మన్ తాళ్ళూరి శ్రీనివాసరాజు రిబ్బన్ కత్తిరించి ప్రారంబించారు. బ్లడ్ డోనేషన్ క్యాంప్లో 107వ సారి రక్తదానం చేస్తున్న చైర్మన్ తాళ్ళూరి శ్రీనివాసరాజు రక్త దానం చేసి క్యాంప్ లో ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో చార్టెడ్జ్ ఎకౌంటెంట్స్ పాల్గొని స్వచ్ఛంద రక్తదానం చేసారు. ఈసందర్భంగా చైర్మన్ తాళ్ళూరి శ్రీని వాసరాజు, సీనియర్ చార్జ్ ఎకౌంటెంట్ ఆదిత్యశర్మలు మాట్లాడుతూ నేడు సి.ఎ. వృత్తిలో ఎదురౌతున్న సవాళ్ళను అధిగమించి దేశ నిర్మాణంలో చార్జ్ ఎకౌంటెంట్స్ కీలక పాత్రను పోషించాలన్నారు. అనంతరం డా. వాడ్రేవు రవి ఆధ్వర్యంలో హెల్దీ లైఫ్ స్టైల్ మేనేజ్ మెంట్ సదస్సు జరిగింది.

విశ్వం వాయిస్
అవినీతిపై-అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్
బుధవారం 2 జూలై 2025
www.viswamvoice.com



# ఫిట్ నెస్ విషయంలో పాత విధానమే కొనసాగించాలి

-రాజానగరం ఎటిఎస్ కేంద్రం వద్ద నిరసన

-కంబాల చెరువు నుంచి జేఏసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ , జూలై 1 :** రవాణా వాహనాల ఫిట్‌నెస్‌ను (బ్రేక్) రవాణా శాఖ అధికారుల నుండి ప్రైవేట్ సంస్థలకి కూటమి ప్రభుత్వం అప్పగించడాన్ని నిరసిస్తూ చేపట్టిన ఛలో రాజానగరం విజయవంతమైందని జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్లు వాసంశెట్టి గంగాధరరావు, బాక్స్ ప్రసాద్ వెల్లడిరచారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం స్పందించి దీనిపై సరైన నిర్ణయం తీసుకుని ఎటిఎస్ సెంటర్ల విషయంలో రవాణా వాహనాల విషయంలో సానుకూలంగా స్పందించాలని కోరారు. చలో రాజానగరం సందర్భంగా స్థానిక కంబాల చెరువు హైటెక్ బస్టాండ్ వద్ద నుంచి లారీలు, ఆటోలు, మినీ వ్యాన్లు, గూడ్స్ వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మాజీ ఎంపీ మార్గాని భరత్‌రామ్ ప్రారంభించారు. ఆయన కార్మికులతో కలిసి రాజానగరం ఎటిఎస్ సెంటర్ వద్దకు చేరుకుని వారి నిరసనలో భాగస్వాములయ్యారు. జేఏసీ ఆందోళనకు డిసిసి అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు తదితరులు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా, మార్గాని మాట్లాడుతూ ఆటోలు, మినీవ్యాన్లు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న రవాణా వాహానాల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంత కర్కశంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఫిట్‌నెస్‌కు ఎటిఎస్ సెంటర్లను ఏర్పాటు చేయనప్పటికీ ఆంధ్రప్రదేశ్ అత్యుత్సాహం ప్రదర్శించడం దారుణమన్నారు. వెంటనే ఈ విధానాన్ని ఉప సంహరించాలని, పాత పద్ధతిలోనే ఎంవిఐల ద్వారా వాహనాల ఫిట్‌నెస్ తనిఖీ చేయించుకునే పద్ధతిని తీసుకుని రావాలని డిమాండ్ చేసారు. టీకే మాట్లాడుతూ రవాణా కార్మికులు ఇప్పటికే చాలా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. రాజానగరం ఎటిఎస్ సెంటర్ వద్ద జరిగిన ధర్నాలో వాహనాల యజమానులు, కార్మిక సంఘాల నాయకులు పెద్దఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు. వాసంశెట్టి మాట్లాడుతూ ఇప్పటికే ఎటిఎస్ సెంటర్లకు వ్యతిరేకంగా అఖిల పక్ష పార్టీల మద్దతు కూడగట్టామని, త్వరలోనే జేఏసీ సమావేశంలో చర్చించి తదుపరి కార్యాచరణ చేస్తామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రవాణా కార్మికులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని స్పష్టం చేసారు. బాక్స్ ప్రసాద్ మాట్లాడుతూ రవాణా కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పక్కనే ఉన్న కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ దీనిపై దృష్టి సారించాలని కోరారు. గత ప్రభుత్వం వాహన మిత్ర పథకం ద్వారా 10 వేల రూపాయలు ప్రతీ ఏటా ఇచ్చేదని దాని వల్ల రవాణా కార్మికులకు బ్రేక్ ఇతర ఇబ్బందులు పరిష్కరించుకునేందుకు వీలు కలిగేదన్నారు. ఈ ప్రభుత్వం ద్వారా రవాణా కార్మికులను ఆర్థికంగా ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు. జేఏసీ నేతృత్వంలో రాష్ట్రంలో, కేంద్రంలో కూడా అందర్నీ కూడగట్టుకుని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు పోలుపల్లి నాగేశ్వరరావు, సప్పా ఆదినారాయణ, కాకినాడ కృష్ణ, జి.నరసింహారావు, లారీ యూనియన్ నాయకులు గోపాల్, రావు, తదితరులు పాల్గొన్నారు.



**విశ్వం వాయిస్ న్యూస్, రాజమహేంద్రవరం**

పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామానికి వస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రాజమహేంద్రవరం మధురపూడి విమానాశ్రయంలో ఘన స్వాగతం పలుకుతున్న రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ , జిల్లా ఇన్చార్జ్ మంత్రి నిమ్మల రామా నాయుడు, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎస్పీ డి నరసింహా కిషోర్, ఏలూరు రేంజ్ డి ఐ జి జి అశోక్ కుమార్, శాసన మండలి సభ్యులు పెరబత్తుల రాజశేఖర్ , శాసన సభ్యులు బత్తుల బలరామ కృష్ణ, ఆదిరెడ్డి శ్రీనివాసు, మద్దిపాటి వెంకటరాజు, తదితరులు

## జగన్ అంటే బాబుకు భయం

-వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు వేణు

-రాజమండ్రి రూరల్ లో “బాబు షూరిటీ మోసం గ్యారంటీ” కార్యక్రమం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్, జూలై 1:** జగన్ అంటే చంద్రబాబుకు భయమని వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి చెల్లు బోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ అన్నారు. సోమవారం బొమ్మూరులోని జిల్లా పార్టీ కార్యాలయంలో కడియం మండల పార్టీ అధ్యక్షులు యాదల సతీష్ చంద్ర అధ్యక్షతన రూరల్ నియోజక వర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి చెల్లు బోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ, రాజమండ్రి పార్లమెంటరీ నియోజక ఇంచార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వేణుగోపాల కృష్ణ మాట్లాడుతూ, ప్రమాదాలు జరిగినపుడు ఎక్కడైనా డ్రైవర్ పై కేసు పెట్టడం చూసాం గానీ కారులో ప్రయాణిస్తున్న వారిపై కేసు చూడలేదన్నారు. కారులో ప్రయాణిస్తున్న జగన్ పై కేసు పెట్టడం బాబు భయానికి ఒక ఉదాహరణ అన్నారు. బాబు మొదటి సంవత్సరం పథకాలు అమలు చేయకుండా, రెండో ఏడాది అరకొరగా ప్రకటనలకు పరిమితం అయ్యారన్నారు. రాష్ట్రంలో ఇసుక దందా, మట్టి, మద్యం దందా విచ్చల విడిగా జరుగుతోందన్నారు. గోరంట్ల బుచ్చయ్య చౌదరి అక్రమ సంపాదనకు హద్దు లేకుండా పోయిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఏ విధంగా నష్టపోతున్నారో వివరించాలని కేడర్ కు వేణు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా క్యూఆర్ కోడ్ ను ఆవిష్కరించారు. డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ , కార్యకర్తలకు వైఎస్సార్సీపీ అధినాయకత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రానున్నది వైఎస్సార్సీపీ కార్యకర్తల ప్రభుత్వమన్నారు. అందుకే శిక్షణా తరగతులు, ఇన్సూరెన్స్ వంటి ప్రక్రియలు చేపట్టానున్నారని చెప్పారు. జగన్ ఆదేశాల మేరకు సీనియర్ నాయకులు మాజీ మంత్రి వేణు సారథ్యంలో ప్రజాపక్ష పోరాటాలతో ప్రజల పక్షాన నిలబడదామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వున్న ఈ ఏడాది కాలంలో ప్రజలు ఏ విధంగా నష్టపోయారో ప్రజలకు తెలియజేయాలని, అదే ఈ ఏడాది కాలంలో జగనన్న ప్రభుత్వం ఉంటే ప్రజలకు ఏ ఏ పథకాలు అందేవో వివరించాలని రాజమండ్రి పార్లమెంటరీ నియోజక వర్గ ఇంచార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కోసం మెరుగైన సౌకర్యాలు

- వారి ఆరోగ్యం కోసం స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నాం
- విద్యార్థినులను ఎవరైనా టీజ్ చేస్తే వారి తాట తీస్తాం
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- 45వ డివిజన్ జమునా స్కూల్లో రూ. 5 లక్షలతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ప్రారంభం
- విద్యార్థులకు కిట్లు పంపిణీ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు తమ కూటమి ప్రభుత్వం మెరుగైన సౌకర్యాలు కల్పిస్తోందని, అలాగే విద్యార్థుల ఆరోగ్యం కోసం పరిశుద్ధమైన, స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు తాము కృషి చేస్తున్నట్లు రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. విద్యార్థులు ఆరోగ్యంతో ఉంటేనే ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుందని ఆయన అన్నారు. భవానీ ఛారిటబుల్ ట్రస్టు, పరమేష్ బయో టెక్ సంయుక్త ఆర్థిక సహాయం రూ.5 లక్షల వ్యయంతో 45వ డివిజన్‌లోని జమునా నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో నెలకొల్పిన ఆర్వో ప్లాంటును కూటమి నాయకులతో కలిసి ఆయన మంగళవారం ప్రారంభించారు. అలాగే విద్యార్థులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చేతుల మీదుగా యూనిఫాం కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రోడ్లు, కాలువలు నిర్మిస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి సదుపాయం కల్పించాలని మాజీ కార్పొరేటర్ కొయ్యల రమణ తనతో చెప్పారని, ప్రస్తుతం అక్కడ ఉన్న వాటర్ ప్లాంటు పేపరుమిల్లు వారు ఇచ్చిందని, దానిని బాగు చేయిస్తే సరిపోతుందా అని అడిగితే, కొత్తది ఏర్పాటు చేయాలని సూచించారని దీంతో తన మిత్రుడిని సంప్రదించి రూ.5 లక్షల విలువ చేసే ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. ఇప్పటికే రాజమండ్రి సిటీ నియోజకవర్గంలో ఐదు ఆర్వో ప్లాంటులను ఏర్పాటు చేయించామని ఇది ఆరవదని ఆయన చెప్పారు. గత వైసీపీ పాలనలో విద్యార్థులకు ఇచ్చే యూనిఫాం, ఇతర వస్తువుల మీద జగన్ బొమ్మ వేసుకుని పంపిణీ చేసేవారని, కూటమి అధికారంలోకి వచ్చాక ఆదర్శ ఉపాధ్యాయుడు, మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుమీద వాటిని పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా విద్యార్థులకు ఇచ్చే కిట్లు మీద ప్రభుత్వ ముద్ర తప్ప సీఎం, డిప్యూటీ సీఎం, విద్యాశాఖ మంత్రి పేరు, ఫోటోలు వేయకూడదని కూటమి ప్రభుత్వం ఒక పాలసీగా తీసుకుందని ఆయన చెప్పారు. ఈ యూనిఫాం, బెల్టు, ఇతర వస్తువులపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ ఫోటోలు వేసుకుంటే ఎవరూ కాదనలేరని కాని తమ కూటమి ప్రభుత్వం అలా చేయకుండా ఆదర్శ ఉపాధ్యాయుడు, మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫోటో పేరుమీద వాటిని పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలా చేయడంవల్ల రాధాకృష్ణన్ గొప్పతనం విద్యార్థులకు తెలుస్తుందన్నారు. అలాగే మధ్యాహ్నం భోజనం పథకానికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచన మేరకు అన్నపూర్ణ డొక్కా సీతమ్మ పేరు పెట్టినట్లు ఆయన చెప్పారు. విద్యార్థినులను ఎవరైనా వేధిస్తే తన దృష్టికి తీసుకు రావాలని, అలా వేధించే వారి సంగతి తేల్చుతామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు హెచ్చరించారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని శాంతా కుమారిని ఘనంగా సత్కరించారు. రాజమండ్రి పార్లమెంట్ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి కొయ్యల రమణ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కాశి నవీన్ కుమార్, మజ్జి రాంబాబు, వై శ్రీను, వర్రే శ్రీనివాస్, నక్కా చిట్టిబాబు, బుడ్డిగ రాధా, ఉప్పులూరి జానకి రామయ్య, కంటిపూడి శ్రీను, కొల్లి బుజ్జి, బుడ్డిగ రవి, మొకమాటి సత్యనారాయణ, సలాది ఆనంద్, కేబుల్ మురళి, మళ్ల వెంకటరాజు, మండల నాయుడు, ఆడారి లక్ష్మినారాయణ, చాపల చిన్నరాజు, కవులూరి వెంకట రావు, పాఠశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబుకు మధురపూడి విమానాశ్రయంలో ఘన స్వాగతం.




**కోరుకొండవిశ్వం వాయిస్ న్యూస్:** ఎన్టీఆర్ భద్రత సామాజిక భరోసా పింఛన్లు పంపిణీకి మధురపూడి విమానాశ్రయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు జిల్లా అధికారులు రాజకీయ ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. మంగళవారం ఒకటో తేదీ కావడంతో జిల్లాలోని కొవ్వూరు నియోజకవర్గం తాళ్ళరేవు మండలం మలకపల్లి గ్రామంలో పేదలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేయడానికి చంద్రబాబు మధురపూడి విమానాశ్రయానికి చేరుకున్నారు.

## మహిళ పట్ల స్పందించిన డివైన్ హ్యాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ.

స్వచ్ఛంద సంస్థకు పలువురు కృతజ్ఞతలు.



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న కాలువలో గత పది రోజుల నుండి మతిస్థిమితం లేని మహిళ రేయింబవళ్లు అక్కడే ఉంటుంది. ఒంటిమీద కనీసం దుస్తుల లేకపోవడం, తీవ్ర దుర్గంధంతో నిండిన కాలువలో దోమలతో పాటు పందులు, పాములు కూడా సంచరిస్తున్నాయి. ఇటీవల ఏజెన్సీలో వర్షం కారణంగా అర్ధరాత్రి ఉధృతంగా వరద నీరు వచ్చే ప్రమాదం కూడా పొంచి ఉంది. ఈ విషయం కోరుకొండ పాత్రికేయుల దృష్టికి రాగా, పాత్రికేయులు వెంటనే చరవాణి ద్వారా పలు గ్రూపులకు చేరడం జరిగింది. రాజమహేంద్రవరం కి చెందిన డివైన్ హ్యాండ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ స్పందించి, కోరుకొండ పంచాయతీ, ఆటో యూనియన్ సభ్యుల సహకారంతో ఆమెను వైద్య నిమిత్తం రాజమహేంద్ర ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం ఆమెను అనాధాశ్రమంలో చేర్చనున్నట్లు స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు రసూల్, భరత్ రాఘవ, కుమార్ తెలిపారు. వీరు కరోనా దగ్గర నుండి పదిమంది సభ్యులతో సంఘ ఏర్పాటు చేసి అనాధ శవాల ఖననం, రక్తదానం, నిరాశ్రయులైన వారిని ఆశ్రమాల్లో చేర్పించడం వంటి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. తమ సేవలకు గుర్తింపుగా ప్రస్తుత సాంస్కృతిక పర్యాటకశాఖమాత్యులు కందుల దుర్గేష్, రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా వంటి ప్రముఖుల ప్రముఖుల చేతుల మీదుగా అవార్డులు అందు కున్నట్లు తెలిపారు. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు 8143225514,9393143343 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇస్తే, సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

## ఆరవల్లి ఘటనను వక్రీకరించొద్దు



**అత్తిలి, విశ్వం వాయిస్ న్యూస్:** అత్తిలి మండలం ఆరవల్లి గ్రామంలో జరిగిన మాల వర్గాల పై దాడిని వక్రీకరిస్తూ సోషల్ మీడియా వేదికగా అబ్బుదాసరి లాజర్ చేసిన ఆరోపణలను పై అత్తిలి మండలం మాల సమైఖ్యత ఆధ్వర్యం లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ అబ్బుదాసరి లాజర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. జాతి ప్రయోజనాలు కోసం తమ తమ వర్గాలకు అండగా నిలవడంలో తప్పు లేదని, కాని అత్యంత ఘోరంగా హత్యాప్రయత్నం చేసిన నిందితులకు కొమ్ము కాసే ప్రయత్నాలు చేయొద్దని హితవు పలికారు. అక్కడ జరిగిన వాస్తవాలను గ్రహించాలని కోరారు. ఇటువంటి వీడియోలు చేసి ఘటనను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేయొద్దని కోరారు. నిజంగా దళిత జాతి పట్ల మీకు ప్రేమ ఉంటే ఒకసారైన బాధితులను పరామర్శించి వారి తగిలిన గాయాలను చూడండి, వారు ఎంతటి ప్రాణాపాయ స్థితిలో ఉన్నారో, చావుబతుకుల మధ్య ఏ విధంగా కొట్టమిట్టాడుతున్నారో తెలుసుకోండి. మీరు ఇటువంటి వీడియోలు చేసి ఘటనను తప్పు దోవ పట్టించాలని చూస్తే మేం కూడా ఇదే స్థాయిలో తీవ్రంగా ప్రతిఘటిస్తాం అని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల మాల సమైక్య నాయకులు పొనుగు వినయ్, బట్టు నాగరాజు, బుడితి సుజన్ కుమార్, బుంగా ఇమ్మానియేలు, కోరుకొల్లు వెంకట్రావు, రాపాక నాని, ఈదూరి రాంబాబు, సబ్బితి రాజేష్, కొల్లి చిన్ని, వరిఘేటి చంద్రరావు, ఇల్లూరి సంపదరావు, దాసు, బుంగా పద్మారావు, కోట సూరిబాబు, కుసుమే రాజు, ఉడుమూడి ప్రసాద్, గుడిసే సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యాల్లో సమాజ సేవ చేయాలి

- అబ్దుల్లా కుటుంబ సభ్యులు, స్నేహితులు పిలుపు
- పేదలకు దుస్తులు పంపిణీ... అన్నదానం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మన ప్రతి శుభ కార్యక్రమాల్లో సమాజ సేవ చేస్తే దానితో వచ్చే ఆనందం మాటల్లో చెప్పలేనిదని అబ్దుల్లా కుటుంబ సభ్యులు, స్నేహితులు అన్నారు. సమాజ సేవకులు, అల్ సమీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత, తెలుగుదేశం పార్టీ నాయకులు మహ్మద్ అబ్దుల్లా పుట్టిన రోజు సందర్భాన్ని పురస్కరించుకుని అబ్దుల్లా కుటుంబ సభ్యులు, స్నేహితులు స్థానిక ఆర్టీఓ కార్యాలయం పక్కన ఉన్న గౌతమీ జీవకారుణ్య వృద్ధాశ్రమంలోని వృద్ధులకు దుస్తులు, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నగరంలోని వివిధ ప్రాంతాల్లోని పేదలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబ్దుల్లా పుట్టిన రోజు సందర్భంగా ప్రతి ఏటా ఆయనే ప్రత్యక్షంగా పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహించేవారని, ప్రస్తుతం ఆయన వేరే ప్రాంతానికి వెళ్లిన నేపథ్యంలో తామంతా కలిసి ఆయన పేరిట కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో జరిగే శుభ కార్యక్రమాల సందర్భంగా మనకున్న దానిలో కొంత సమాజం కోసం తీసి సేవా కార్యక్రమాలు చేస్తే బాగుటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫజల్, సుహల్, కరీమ్, సాద్, తయాబ్, ఇర్ఫాన్, షకీల్, దనీష్, సనాల్, ఎస్‌కె బషీర్,వరుణ్, రాము, పుష్కర్, భరత్, రాజేష్, రవి తేజ, సిద్ధు, గణేష్, ఫజల్, శ్రావణ్, భార్గవ్ చౌదరి, సందీప్ జూపూడి, చక్రి తదితరులు పాల్గొన్నారు.

## రవాణా కార్మికుల భద్రతకు న్యాయస్థానమే శరణ్యమా!



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** రవాణా వ్యవస్థ మనుగడకు పెనుముప్పుగా పరిణమించిన ఆటోమేటిక్ టెస్టింగ్ సిస్టం (ఏటీఎస్)ను రాష్ట్రప్రభుత్వం తక్షణం ఉపహరించాలని ఏపీ ట్యాక్సీ ఓనర్స్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక రోడ్ మరియు రవాణా కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. అసోసియేషన్ సభ్యులు ఏవో ఎం సత్తిబాబుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తమ అభ్యర్థనను తెలియపరిచింది సాంకేతిక వాహనముల సామర్థ్యాన్ని అంచనా వేయగల ప్రక్రియను నిర్వహించడానికి ఏటిఎస్ విధానం ఉపకరించకపోగా వాహనము యొక్క ఇంజన్ తదితర ముఖ్యమైన భాగములకు హాని జరుగుతున్నదని మోటార్ కార్మికులు అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు ముచ్చకర్ల సత్యనారాయణ మాట్లాడుతూ అనుభవపూర్వకంగా ఏటిఎస్ ప్రక్రియ విఫలమైనదన్న వాస్తవాన్ని ఇప్పటికీ పలు విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం వారి దృష్టికి తీసుకు వెళ్ళినప్పటికీ ఎటువంటి స్పందన రాకపోవడంతో కార్మిక లోకం ఆందోళనకు గురవుతున్నదని తమ ఆవేదనను వ్యక్తపరిచారు. ప్రభుత్వ ఉదాసీనత కారణంగా రోడ్డు రవాణా వాహనములు మనుగడకు ముప్పు వాటిల్లుచున్న వదంతములు చోటు చేసుకుంటున్న వాస్తవాలను తీవ్రంగా పరిగణించాలని లేదంటే రోడ్డు రవాణా కార్మికులు బ్రతుకులు రోడ్డున పడే దుర్భర పరిస్థితులు ఏర్పడగలవని ఆయన వివరించారు. ఇతర రాష్ట్రాల్లోనూ ఈ ఏటీఎస్ విధానాన్ని వ్యతిరేకించాయి. కార్మికులు జీవించే హక్కుకి భంగకరంగా పరిణమించిన ఏటిఎస్ విధానాన్ని ఉపహరించకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సిన తప్పని పరిస్థితులు నెలకొని ఉన్నాయని ముచ్చకర్ల అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి దొమ్మేటి సోమ శంకర్, గోకవరం టాక్సీ స్థాన్డ్ అధ్యక్షలు మార్గాన వసంత కుమార్, దేముడు, వెన్న సత్యనారాయణ, నారాయణ కుమార్ నిడదవోలు టాక్సీ స్టాండ్ అధ్యక్ష కార్యదర్శులు బాలస్వామి, కురసాల రామకృష్ణ,కొవ్వూరు టాక్సీ స్టాండ్ అధ్యక్షులు శ్రీనివాస మునీంద్ర, కనకరాజు మండపేట టాక్సీ స్టాండ్ అధ్యక్ష కార్యదర్శులు గోమాడ శ్రీనివాస్, కేదార్ అనపర్తి ట్యాక్సీ స్టాండ్ అధ్యక్ష కార్యదర్శులు పితాని మాసరా, చింతాడ దుర్గారావు ద్వారపూడి రమణ, కోటిపల్లి బస్టాండ్ సప్ప అప్పారావు, బోరా శ్రీనివాస్ రెడ్డి, బంగారయ్య, తదితర యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు విద్యతో పాటు పాఠశాల అభివృద్ధికి కృషి.

బిప్రధానోపాధ్యాయురాలు గంగాభవాని.



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలోని గుమ్ములూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నతపాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు నూకరాజు, హేమంత్ కుమార్ చేసిన కృషి ఎనలేనిదని ప్రధానోపాధ్యా యురాలు గంగాభవాని అభినందించారు. మంగళ వారం బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులను గ్రామస్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయసిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గంగాభవాని మాట్లాడుతూ హిందీ ఉపాధ్యాయులు హేమంత్ కుమార్ పాఠశాలలో సుమారు లక్షరూపాయల వరకు ఖర్చుచేసి పాఠశాల ప్రాంగణంలో కొబ్బరి మొక్కలు,విద్యార్థులకు క్రీడాసామాగ్రి, పుస్తకాలు, పెన్నులు విద్యార్థులకు అందజేసి, విద్యతో పాటు వారిని క్రీడలలోనూ ప్రోత్సహించడానికి మంచి చేయూత ఇచ్చారన్నారు. ఫిజికల్ డైరెక్టర్ నూకరాజు తనదైన శైలిలో విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టడం, మండలస్థాయి క్రీడోత్సవాలు గుమ్ములూరులో జరగడానికి చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. బదిలీపై వెళ్తున్న ఇరువురు ఉపాధ్యాయు లకు గ్రామస్తుల ఆధ్వర్యంలో పూలమాలవేసి,సాలువాతో ఘనంగా సత్కరించి, మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయసిబ్బంది రామకృష్ణ, మధు, నాగేశ్వరరావు, చంద్ర బోస్, చిన్నారావు, జాకబ్ రాజు, లక్ష్మీ, ప్రసన్న, లింగేశ్వర ప్రియదర్శిని, సుమతి కుమారి, గ్రామస్తులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఛలో కలెక్టరేట్‌కు భూమిలేని పేదలు తరలిరావాలి

**సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల**

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామ రాజు జయంతిని పురస్కరిం చుకుని జూలై 4వ తేదీన మండల కేంద్రం సిపిఐ ఎంఎల్ పార్టీ జిల్లా కార్యాలయం నందు పండించుకునేందుకు భూమి లేని నిరుపేదల సమస్యలను సమావేశంలో అడిగి తెలుసుకునేందుకు మరి కొద్ది రోజుల్లోనే పేద ప్రజలకు ప్రభుత్వ భూములు పంచి పెట్టాలంటూ వినతి పత్రాన్ని కలెక్టరేట్లో సమర్పించే దిశగా కార్యాచరణను రూపొందించుకునేందుకు జూలై 4 మధ్యాహ్నం 2 గంటలకు పార్టీ కార్యాలయం నందు సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా పలివెల మాట్లాడుతూ అదే రోజున అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించడం జరుగుతుందని అన్నారు. రాజానగరం నియోజకవర్గ వ్యాప్తంగా ఎలాంటి భూమి లేని నిరుపేదాలందరూ సిపిఐ ఎంఎల్ పార్టీ కార్యాలయం నందు తమ పేరును నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఏళ్ల తరబడి నిరుపేదలు నిరుపేదలుగానే ఉంటున్నారని భూస్వాములు లెక్కనేనంత ఆస్తిని సంపాదించుకొని బతుకుతున్నారని అన్నారు. ఒక్కడికే ఎందుకు వందలాది ఎకరాలు ఉన్నాయని ప్రభుత్వాలు నేటికీ ఆలోచించక పోవడం చాలా బాధాకరమని తెలియజేశారు. ఆరోజుల్లోనే అల్లూరి సీతారామరాజు హక్కుల గురించి వివరించి ప్రజల్లో ధైర్యాన్ని పెంపొందించి అన్యాయాలను ఎదిరించారని అన్నారు. అల్లూరి సీతారామరాజు పేద ప్రజలందరినీ ఐక్యం చేసి పోరాడినట్లుగా పేద ప్రజలందరూ ఒక తాటిపై ఉంటేనే ప్రభుత్వ భూములను దక్కించుకోగలమని అన్నారు. నేటి పాలకులు తమ స్వార్థం కోసమే బ్రతుకుతున్నారే తప్ప పేద ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతూ జీవిస్తున్నారో పట్టించుకున్న నాథుడే కరువయ్యారని పలివెల మండిపడ్డారు. నాగంపల్లి,చీపురుపల్లి,పెద్ద కొండేపూడి అలాగే



రాజానగరం నియోజకవర్గంలో పలు గ్రామాల్లో ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేకుండానే కొండ ప్రాంతాలను కొల్లగొడుతున్నారని అన్నారు. గనుల శాఖ,మైనింగ్ అధికారులు ముడుపులకు కక్కుర్తిపడి అక్రమ తవ్వకాలు జరుగుతున్నా చూసీ చూడ నట్లు వ్యవహరిస్తున్నారని దాంతో ప్రజలకు చెందాల్సిన కోట్లాది రూపాయల ప్రజాధనం అన్యాక్రాంతమవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదని అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మిగులు భూములను పేదలకు పంచి పెట్టాలని డిమాండ్ చేస్తున్నానని పలివెల అన్నారు. లేనిపక్షంలో భూమిలేని పేద ప్రజలందరినీ ఏకతాటిపై తీసుకుని వచ్చి త్వరలోనే తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు తగిన వినతి పత్రాన్ని పేదల తరుపున సమర్పించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో పోడు భూములు మిగిలి ఉన్నాయని,వాటిని భూస్వాములు ఆక్రమించు కుంటున్నారని వాటిని పేదలకు అందించాల్సిన అవసరం నేటి నాయకులకు,అధికారులకు ఉందని అన్నారు. పలు సర్వేల పేరుతో ప్రభుత్వ భూములను నాయకులు లాక్కుంటున్నారే తప్ప పేదలకు ఏనాడు పంచిపెట్టిన దాఖలాలు లేవని అన్నారు. సీతానగరం మండలంలో పెద్దకొండేపూడి, చీపురు పల్లి,నాగంపల్లి, నల్లగొండ కోరుకొండ మండలంలో కేశవరం వంటి గ్రామాల్లో పేదలకు దక్కాల్సిన పోడు భూములను భూస్వా ములు అన్యాయం గా ఆక్రమించుకున్న విధానాన్ని పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నా నని అన్నారు. హరితహారం పేరుతో పేదలకు, గిరిజనులకు భూములను ఇవ్వకుండా కొందరు అధికారులు అక్రమంగా ఆక్రమించుకుం టున్నట్లుగా ప్రజల నుండి విమర్శలు వినిపిస్తున్నాయని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేదల అభివృద్ధికి పనిచేయాల్సిన ఆవశ్యకత నేడు ఎంతైనా ఉందని అన్నారు. పేదల ఓట్లతోనే గెలిచిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరవకూడదని అన్నారు. గిరిజన,పేద రైతుల వ్యక్తిగత దరఖాస్తులను నేటి కూటమి ప్రభుత్వం పండించుకునేందుకు ప్రభుత్వ భూమి కావాలని అడిగినా ఎందుకు పరిశీలించడం లేదని ప్రశ్నిస్తున్నానని పలివెల అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రాబోయే రోజుల్లో లక్షలాది మందితో భూమిలేని వారికి భూమి ఇవ్వాలంటూ వినతి పత్రాలను సిపిఐ ఎంఎల్ పార్టీ ద్వారా అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రభుత్వ మిగులు వ్యవసాయ భూములను చెప్పిన మాట నిలబెట్టుకునే దిశగా పేదలకు అందజేస్తే రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వాన్ని పేద ప్రజలు నమ్ముతారని అన్నారు. పేదల సమస్యలపై పోరాటాన్ని ఉధృతం చేయడంలో సిపిఐ ఎంఎల్ పార్టీ ఎప్పుడూ ఒక అడుగు ముందే ఉంటుందని వీరబాబు తెలియజేశారు. నియోజకవర్గంలో పలు గ్రామాల్లో తాను జరిపిన పర్యటన సందర్భాల్లో పేద ప్రజలు కనీసం తిండి గింజలు పండించుకునేందుకు భూమిలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని అన్నారు. అలాగే నేటికీ ఎంతోమంది కనీసం ఇంటి స్థలం లేని వారు ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పటిష్ఠ భద్రతకు 'గన్నెబో' వారి స్టీలేజ్ లాకర్స్

## సువర్ణ వర్తకుల సదస్సులో కంపెనీ రీజనల్ మేనేజర్ సుదీర్ వెల్లడి

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** బంగారం,వజ్ర ఆభరణాలు వంటి విలువైన వస్తువులే కాకుండా విలువైన డాక్యుమెంట్లును పటిష్ఠంగా భద్రపరిచేందుకు 'గన్నెబో' వారి స్టీలేజ్ లాకర్లు నమ్మకమైనవని 'గన్నెబో' కంపెనీ రీజనల్ మేనేజర్ దుప్పాల సుదీర్ పేర్కొన్నారు. స్థానిక గుండువారి వీధిలోని శ్రీ సువర్ణ వర్తక సంఘం కల్యాణ మండపంలో



మంగళవారం నగరంలోని సువర్ణ వర్తకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సుదీర్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యి 'గన్నెబో' తయారు చేస్తున్న సేఫ్టీ లాకర్స్, సేఫ్టీ డోర్స్ ఇతర ఉత్పత్తులు గురించి వివరించారు. జ్యూయలరీ సంస్థలు తమ ఉత్పత్తులను సురక్షితంగా ఉంచుకోవడానికి బిఎఎస్ సర్టిఫికేషన్ కలిగిన సేఫ్టీ లాకర్ లను మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు.ఏదైనా చోరీ, అగ్ని ప్రమాదం సంభవించినా బీమా పరిష్కారం కావాలంటే టార్చ్ అండ్ టూలా (టిఆర్ టిఎల్) రెసిస్టెన్స్ గల సేఫ్టీ లాకర్ లను మాత్రమే వినియోగించాలన్నారు. తమ ఉత్పత్తులు బిఎఎస్ సర్టిఫికేషన్ తో, టిఆర్ టిఎల్ రెసిస్టెన్స్ తో పూర్తి సురక్షితమని వివరించారు. గన్నెబోకు గుజరాత్ లోని వడోదరలో 13ఎకరాలలో అతి పెద్ద కర్మాగారం ఉందన్నారు. హై సెక్యూరిటీ లాకర్ లు, డోర్స్, ఎంట్రన్స్ కంట్రోలర్ లు వంటి ఐదు రకాల సేఫ్టీ ఉత్పత్తులను తయారు చేస్తామన్నారు. ఎటిఎంలలో లాకర్ లను తమ సంస్థే తయారు చేస్తుందన్నారు. అలాగే బయోమెట్రిక్ తో, ఓటిపితో పనిచేసే సేఫ్టీ లాకర్ లు తయారు చేయడం జరుగుతుందన్నారు. మాడ్యులర్ మార్ట్ ను కూడా ఎటువంటి ఆర్ సిసి వినియోగించకుండా పూర్తిగా స్టీల్ తో రూపొందించడం జరుగుతుందన్నారు. రూ.25వేల నుండి రూ.25లక్షల వరకు విలువైన సేఫ్టీ లాకర్ ఉత్పత్తులు తయారు చేస్తున్నామన్నారు. సేఫ్టీ లాకర్ ల విషయంలో బరువుకు కాకుండా పూర్తి స్థాయిలో స్టీల్ వినియోగించారా? పూర్తి సురక్షితమా కాదా అన్నది పరిశీలించు కోవాలని సూచించారు. బ్యాంకింగ్ సెక్టార్ లో 75శాతం తమ కంపెనీ లాకర్లే వినియోగించడం జరుగుతుందన్నారు. ఎటువంటి ప్రచారం లేకుండా కేవలం నాణ్యమైన ఉత్పత్తులు సేవలతో వినియోగదారుల నమ్మకాన్ని చూరగొనడం ద్వారానే తెలుగు రాష్ట్రాలలో వ్యాపారం సాధించామన్నారు. వ్యాపారుల భద్రతే లక్ష్యంగా ఇపుడు ప్రైవేట్ సెక్టార్ లో వ్యాపారంపై దృష్టి పెట్టామన్నారు. తమకు ఒక అవకాశం కల్పిస్తే వ్యాపారులకు పూర్తి సురక్షితమైన లాకర్ లను అందిస్తామన్నారు. ఈ సమావేశంలో చాంబర్ మాజీ అధ్యక్షులు దొండపాటి సత్యంబాబు, శ్రీ సువర్ణ వర్తక సంఘం అధ్యక్షులు అడపా శ్రీహరి, కార్యదర్శి గంటా ప్రకాష్, గౌరవ అధ్యక్షులు కూర్మదాసు ప్రభాకర్, రాష్ట్ర సువర్ణ వర్తక సంఘం కార్యదర్శి దొండపాటి జయసింహ, సువర్ణ వర్తక సంఘం కల్యాణ మండపం అధ్యక్షులు బొడ్డు రామారావు, వెత్సా బాబ్జి, సప్పా వెంకటరమణ, లక్కోజి వీరభద్రరావు, ఇతర కార్యవర్గం, సువర్ణ వర్తకులు,గన్నెబో కంపెనీ ఎపి తెలంగాణా,కర్నాటక టెర్రిటరీ మేనేజర్ ప్రదీప్ కుమార్ గుప్తా, గన్నెబో ఉత్పత్తుల స్థానిక విక్రయ సంస్థ సిఆర్ఎం ఎంటర్‌ప్రైజెస్ సేల్స్ మేనేజర్ లు సురేష్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ ఆలోచన విరమించుకోవాలి

**.రాక్స్ జాతీయ అధ్యక్షులు డా.ఆర్ఎస్.రత్నాకర్....**




**కాకినాడసిటీ :విశ్వం వాయిస్ న్యూస్** కులాల మధ్య చిచ్చుపెట్టే వర్గీకరణ ఆలోచన రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు విరమించుకోవాలని మాలమహానాడు,రాక్స్ జాతీయ అధ్యక్షుడు డా.ఆర్ఎస్.రత్నాకర్ అన్నారు.స్థానిక శాంతిభవన్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 1935లో నాటి రాజ్యాంగం ప్రకారం బ్రిటిష్ ప్రభుత్వమే ఈ ఎస్సీ, ఎస్టీ గ్రూపులను విభజించకూడదని పేర్కొందని గుర్తు చేశారు.ఎస్సీ ఎస్టీలపై విదేశీ పాలకులకే విభజించకూడదన్న అవగాహన ఉన్నప్పుడు, స్వదేశీ పాలకులైన మోడీ, చంద్రబాబు రేవంత్ రెడ్డి లకు అవగాహన లేదా అని ప్రశ్నించారు. రిజర్వేషన్ల పేరుతో ఎస్సీ ఎస్టీల మధ్య చిచ్చు పెడితే సహించేది లేదన్నారు.ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ తప్పు,వెనక్కు తీసుకునే అంతవరకు నిరంతర పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.ఎస్సిలు ప్రజాస్వామ్య, శాంతియుత పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొప్పుల ప్రేమ్ బాబు,చిన్న%శీ% వెంకటేశ్వరరావు,నెల్లి సూరిబాబు, దారా సూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా ట్రస్ట్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్,డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి బాధ్యతల స్వీకరణ

**కాకినాడసిటీ:విశ్వం వాయిస్ న్యూస్** రోటరీ అంటే ప్రజలని సమాజంలో నివసిస్తున్న ప్రజల జీవన విధానం మార్చడమే నిజమైన లక్ష్యంగా ట్రస్ట్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు.రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా డాక్టర్ కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించారు స్థానిక సూర్య కళామందిరంలో జరిగిన రోటరీ డిస్ట్రిక్ట్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం మంగళవారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కృష్ణాజిల్లా నుండి శ్రీకాకుళం జిల్లా వరకు ఉన్న ప్రతి సుమారు 18 రెవెన్యూ జిల్లాల నుండి రోటరీ క్లబ్బులకు చెందిన సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులతోపాటు సిపిఆర్ నిర్వహించే జాతీయ స్థాయి అధ్యక్షులు డాక్టర్ చక్రధర్ రావు బృందం కూడా పాల్గొన్నారు తొలుత సిపిఆర్ శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా పాల్గొన్న సేవ బ్రిడ్జి కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో డి ఎం కిరణ్ న్యూఢిల్లీ పాల్గొని ప్రారంభించారు అనంతరం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భాగస్వామ్యంతో నిర్వహించిన స్వచ్ఛంద రక్తదానశిబిరా కార్యక్రమాన్ని కూడా ఆయన ప్రారంభించారు ప్రముఖ రోటేరియన్ ట్రస్ట్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ రామకృష్ణ స్వచ్ఛంద రక్తదానం చేశారు అనంతరం డిస్టిక్ గవర్నర్గా బాధ్యతలు డాక్టర్ మల్ల వెంకటేశ్వరరావు విజయనగరం నుండి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి బాధ్యతలను స్వీకరించారు అనంతరం డాక్టర్ కళ్యాణ్ ఉద్దేశించి ప్రసంగిస్తూ గవర్నర్ గా బాధ్యతలు స్వీకరించడం అదృష్టంగా భావిస్తున్నారని చెప్పారు నిస్వార్థంగా సేవ చేయాలన్నదే రోటరీ లక్ష్యమని అందుకు అనుగుణంగా ఈ సంవత్సర కాలంలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు యువత అధికారతకు వ్యాధి నిరోధక కార్యక్రమాలకు శాంతిని నెలకొల్పే కార్యక్రమాలను నీటిని పరిరక్షించే కార్యక్రమం వంటి వాటికీ ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ప్రకటించారు సమస్యలను లోతుగా అధ్యయనం చేయడం ద్వారా ప్రజలకు సరైన సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని డాక్టర్ కళ్యాణ ప్రకటించారు నాయకత్వ విలువలను పెంచుతూ అందుకు అనుగుణమైన కార్యక్రమాలు నిర్వహించ దరిచారని చెప్పారు ఇతరులను కరుణ దయ వంటివి అంశాలలో మార్పుగలిగితే గొప్ప విషయంగా ప్రస్తావించారు అంతర్జాతీయ రోటరీ అధ్యక్షులు ఇచ్చిన పిలుపును అనుసరించి యునైటెడ్ ఫర్ గుడ్ అనే అంశానికి ప్రాధాన్యతతో కూడిన అనేక కార్యక్రమాలను నిర్వహించడానికి కృషి చేయదలిచినట్లు చెప్పారు ఒంటరిగా సేవ చేయడం కన్నా అందరూ



కలిసి సేవ చేయడం అసాధారణమైన స్థితిలో ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించడానికి వీలు కలుగుతుందని ఆయన అన్నారు సమాజంలో సమగ్రమైన మార్పులు తీసుకురావడానికి కృషిచేరిచారని చెప్పారు ఈ సంవత్సరం రోటరీ డిస్ట్రిక్ట్ లో ఉన్న సుమారు పదివేల మంది సభ్యుల మరియు యువతకు సిపిఆర్ శిక్షణా కార్యక్రమాన్ని ఈ సంవత్సర కాలంలో డాక్టర్ చక్రధర్ రావు సహకారంతో నిర్వహించదల్చానని డాక్టర్ కళ్యాణ్ ప్రకటించారు పాఠశాల స్థాయిలో 8 9 10 తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సిపిఆర్ శిక్షణ ఇవ్వడానికి అందరి రోటరీ క్లబ్బుల సభ్యులను భాగస్వామ్యం చేస్తూ ఈ కార్యక్రమాన్ని ముందు కు తెలుసుకొని తీసుకెళ్తామన్నారు పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్ తీయడంతో పాటు మొక్కల పరిరక్షణ కూడా ఎంతో అవసరమని రానున్న తరానికి మన అందించే ప్రాణాధార ప్రపంచంగా ఆయన ప్రస్తావించారు ప్లాస్టిక్ రహిత సమాజాభిర్భావానికి కృషి చేయడానికి గత ఆరు మాసాలుగా పనిచేస్తున్నారని ఇప్పటివరకు 5000 వాటర్ బాటిల్స్ ను వినియోగించకుండా ప్రత్యామ్నాయ విషయాలపై శ్రద్ధ పెట్టామన్నారు గత రోటరీ గవర్నర్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు ప్రతిపాదించిన ప్రాజెక్టులను కొనసాగించే విధంగా కృషి చేస్తానని ప్రకటించారు అనంతరం రోటిరీ డిస్ట్రిక్ట్ పాస్ట్ గవర్నర్లు అందరినీ డాక్టర్ కళ్యాణ్ దంపతులు ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో నగరంలో ఉన్న వైద్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు వివిధ రోటరీ క్లబ్బులకు చెందిన సభ్యులు కూడా పాల్గొన్నారు

## రాపాక గ్రామ పంచాయతీలో వెలగని వీధిదీపాలు

**పట్టించుకోని పంచాయతీ అధికారులు**



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రాపాక గ్రామ పంచాయతీలో వీధి దీపాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో ఇళ్లలో నుంచి బయటకు రావాలంటేనే కష్టంగా ఉందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా రాపాక గ్రామంలో పోయిన వీధి దీపాలు కొత్తవి వేసిన సందర్భాలు లేవని బాబు జగజీవన్ రామ్ యూత్ నాయకుడు మోర్త వీరనాగు ఆరోపిస్తున్నారు. గత వైసిపి పాలనలో వేసిన వీధి దీపాలు అక్కడక్కడ వెలుగుతున్నాయే తప్ప,కూటమి పాలనలో ఇంతవరకు కొత్తవి ఏర్పాటు చేయలేదని గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు. రాత్రి సమయంలో ఇళ్లలో నుంచి బయటకు రావాలంటే తీవ్ర భయాందోళ చెందుతున్నట్లు తెలియజేస్తున్నారు. గ్రామాల్లో విషపురుగుల సంచారం అధికంగా ఉండడంతో పొద్దు గూకితే ఇళ్లలోనుంచి బయటకు రాలేకపోతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. రాపాక నుండి నల్లగొండ రోడ్డుపైకి రావాలంటే వాహనాల వలన భయ భ్రాంతులు చెందుతున్నట్లు తెలియజేస్తున్నారు. ఎవరికి ఎప్పుడు ఏప్రమాదం జరుగు తుందో అని ఆందోళన చెందు తున్నట్లు చెబుతున్నారు. ప్రస్తుతం వర్షాలు అధికం కురుస్తుండంతో పాటు,పగలు ఎండ వేడిమి కూడా అధికంగా ఉండడంతో విషపు పురుగులు ,తేళ్ళు, ఎక్కువగా గ్రామాల్లోకి వస్తున్నట్లు చెబుతున్నారు. అంతేగాకుండా చినుకు పడితే చాలు విద్యుత్ కోతలు కూడా అధికంగా ఉన్నాయని చెబుతున్నారు. దీంతో ఏమి చేయాలో దిక్కుతోచడం లేదని ప్రజలు వాపోతున్నారు. రాపాక గ్రామ పంచాయతీ కార్యదర్శిని వీధి లైట్లు వేయమని అడుగగా లైట్లు వేయాలంటే కనీసం నెల రోజులు పడుతుందని ఆయన సమాధానం చెబుతున్నట్లు గ్రామ ప్రజలు తెలియ జేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి పట్టించుకోక పోవడంతో ప్రజలు పడుతున్న బాధలు వర్ణాణాతీతంగా మారాయి. ఇప్పటికైనా మండలఅధికారులు ,ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామాల్లో వీధిదీపాలు ఏర్పాటు చేయా లని రాపాక గ్రామపంచాయతీ ప్రజలు,దళితవాడ ప్రజలు కోరుతున్నారు. ప్రజా సమస్యలపై స్పందించని కార్యదర్శులు ఏం చేస్తున్నారనే ఆరోపణలు కూడా ప్రజల నుండి వినిపిస్తున్నాయి.

## సీఎం చంద్రబాబును కలిసిన కుడుపూడి సత్తిబాబు



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను రాజమహేంద్రవరం మధురపూడి విమానాశ్రయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు గులాబీలు సమర్పించి ఆయనకు ఘన స్వాగతం పలికారు.

## డాక్టర్ బీసీ రాయ్ సేవలే నేటి వైద్యులకు స్ఫూర్తి

**– జాతీయ ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బీసీ రాయ్ పేదలకు అందించిన సేవలే నేటి వైద్యులకు స్ఫూర్తి అని కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) జాతీయ ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు అన్నారు. మంగళవారం కమ్యూనిటీ పారామెడిక్స్%డ%ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్(ది పీఎంపీ అసోసియేషన్)రాజమండ్రి శాఖ ఆధ్వర్యంలో స్థానిక హుక్కుంపేట గోదావరి రుచులు కాన్ఫరెన్స్ హాల్ రాజమండ్రి శాఖ అధ్యక్షులు రహమాన్ ఖాన్ అధ్యక్షతన జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు మాట్లాడుతూ అపరి ధన్వంతరి డాక్టర్ బీసీ రాయ్ 1882 జూలై 1వ తేదీన జన్మించారని, పేదలకు సేవలందించుట వైద్య వృత్తి ద్వారానే అవకాశం ఉందని భావించి వైద్యులుగా కలకత్తాలో ఎంతోమంది పేదలకు వైద్య సేవలందించారని,ఈ సేవలతోనే కలకత్తా మేయర్ గా,పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి కూడా అయ్యారని అన్నారు. భారతదేశంలో వైద్య వృత్తిలో ఎన్నో కీలకమైన సంస్కరణలు చేసారని,ఆయన సేవలను గుర్తిస్తూ భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు తో గౌరవించడం జరిగిందని అన్నారు,అయన 1962 జూలై 1వ తేదీన పరమపదించడం జరిగిందని,ఆయన జయంతి వర్ధంతి ఒకే రోజు రావడం,ఆయన స్మరిస్తూ ఈ రోజు ను డాక్టర్స్ డే గా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. జాతీయ ఉపాధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు, జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పి దేవానందం, జిల్లా కోశాధికారి పి చిన్ని, మండల కార్యదర్శి మట్టా రమేష్, కోశాధికారి యు ప్రసాద్ బాబు,కెఎస్ఎస్ఎన్ రెడ్డి, ఏ సురేష్ బాబు, కె లక్ష్మీ నారాయణల,ఎమ్ బాపూజీ లతో పాటు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వై.యస్ జగన్ ను కలిసిన రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి అరే చిన్ని



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మంగళవారం ఉదయం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ని రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి అరే చిన్ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అరే చిన్ని ఒక ప్రకటనలో మాట్లాడుతూ వైయస్సార్సీపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా,వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నాపై నమ్మకం ఉంచి అరే చిన్ని నాకు రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శిగా నియమితులు అయిన సందర్భంగా రాష్ట్ర స్థాయి పదవి పొందిన మొదటిసారిగా మా ప్రియతమ నాయకులు జగన్ కలవడం జరిగింది అని, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు ఇచ్చిన రాజమహేంద్రవరం మాజీ ఎంపీ మార్గని భరత్ రామ్ కు హృదయ పూర్వక ధన్యవాదాలు,పార్టీ కోసం నిరంతరం కృషి చెయ్యాలని జగన్ తెలిపారు అని అదేవిధంగా కష్టపడతానని అరే చిన్ని తెలిపారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com